RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 248 పేజీలు - 08 గురువారం 31 జులై 2025

## పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత

**- నేడు తీర్పు వెలువరించే అవకాశం**

తొలి అక్షరం/న్యూఢిల్లీ, జులై 30:

తెలంగాణ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేల అనర్హతవేటు పిటిషన్లపై గురువారం సుప్రీంకోర్టు తీర్పును వెలువరించనున్నది. స్పీకర్‌కు కోర్టులు సూచనలు చేసే అంశంపై సర్వోన్నత న్యాయస్థానం తుది తీర్పును వెలువరించనున్నది. స్పీకర్ నిర్ణయం తీసుకునేలా కోర్టులు జోక్యం చేరసుకోవచ్చా? అనే అంశంపై ఇప్పటికే వాదనలు విన్నది. ఈ అంశంపై ఇప్పటికే సుదీర్ఘంగా వాదనలు కొనసాగాయి. దాంతో తీర్పును ధర్మాసనం రిజర్వ్ చేసింది. ఈ కేసులో గురువారం ఉదయం సీజేఐ ధర్మాసనం తీర్పును వెలువరించనున్నది. బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రె స్‌లో చేరిన విషయం తెలిసిందే. ఆయా ఎమ్మెల్యేలపై అసెంబ్లీ స్పీకర్ నిర్ణయం తీసుకోకపోవ డాన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్, ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కేపీ వివేకా నంద సుప్రీం కోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఆయా పిటిషన్లపై సుప్రీంకోర్టు పలుసార్లు విచారణ జరిపింది. ఎమ్మెల్యేల అనర్హతపై తాజాగా తీర్పును వెలువరించనున్నది. బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేల భవితవ్యం గురువారం తేలనున్నది. దాంతో రాష్ట్ర రాజకీయాల్లో సర్వత్రా ఉత్కంఠ నెలకొన్నది.

# స్థానిక విజయం లక్ష్యంగా కాంగ్రెస్ వ్యూహం

**బిసి రిజర్వేషన్ల బిల్లు**

**గట్టెక్కితేనే నెరవేరనున్న లక్ష్యం**

**పార్టీలో ఉత్సాహం నింపేందుకు**

**నేటి నుంచి మీనాక్షి పాదయాత్ర**





తొలి అక్షరం/రంగారెడ్డి,జూలై30:

బిసి రిజర్వేషన్లు ప్రకటించినా..రాష్ట్రపతి ఇంకా ఆమోదించలేదు. దీనిపై కేంద్రాన్ని నిందిస్తూ కాంగ్రెస్ ఉద్యమకార్యాచరణకు సిద్ధం అవుతోంది. ఢిల్లీలో ఆందోళన చేయాలని కాంగ్రెస్ నిర్ణయించింది. 42శాతం రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి ఆమోదం కోసం ఎదురు చూస్తోంది. బిజెపి మాత్రం ఇది ఆమోదయోగ్యం కాదనిచెబుతోంది. అందులో ముస్లిం రిజర్వేషన్లు తొలగించాలని చెబుతోంది. మొత్తంగా ఎవరి రాజకీయం వారిది. ఎవరి ఆలోచన వారిది. ఈ క్రమంలో ఆర్డినెన్స్ పాస్ కాకుంటే.. మావ్యూహం మాకుందని సిఎం రేవంత్ పదేపదే చెబుతున్నారు. అదేంటన్నది ఇప్పుడే తెలియదు. ఈ క్రమంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో నూటికి నూరు శాతం స్థానాల్లో విజయం సాధించాల్సిందేనని పట్టుదలతో కాంగ్రెస్ పనిచేస్తోంది. ఇప్పటికే క్షేత్రస్థాయిలో కార్యకర్తలకు సందేశాలు వెళ్లాయి. మరోవైపు ఏఐసిసి నాయకురాలు, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ జూలై31 గురువారం నుంచి పాదయాత్రకు సిద్ధం అవుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టు-కుని ఈ నెల 31 నుంచి వచ్చే నెల 6వ తేదీ వరకూ తొలి విడత పాదయాత్ర, పల్లె నిద్ర, శ్రమదానం చేయడానికి త్రిముఖ వ్యూహాన్ని ఆమె ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్‌తో కలిసి నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా మీనాక్షి నటరాజన్, మహేష్ కుమార్ గౌడ్ ఎమ్మెల్యే మిగతాది 2లో...

# ఉగ్రవాదం వీడితేనే పాక్‌కు సింధుజలాలు

**◆ కీలక ప్రకటన చేసిన విదేశాంగ మంత్రి జై శంకర్**

**◆సింధూ జలాల ఒప్పందం అమలు నిలిపివేత కొనసాగుతోందని వెల్లడి**

**◆నీరు, రక్తం కలిసి ప్రవహించవని పునరుద్ఘాటన**

**◆నెహ్రూ హయాంలో జరిగిన తప్పిదాలను మార్చవచ్చని మోదీ నిరూపించారని వ్యాఖ్య**



తొలి అక్షరం/న్యూఢిల్లీ, జులై 30: పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో సింధూ జలాల ఒప్పందం అమలు నిలిపివేత కొనసాగుతోందని విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్ స్పష్టం చేశారు. నీరు, రక్తం కలిసి ప్రవహించలేవని ఆయన పునరుద్ఘాటించారు. బుధవారం నాడు రాజ్యసభలో ఆయన మాట్లాడుతూ, పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని విడనాడే వరకు ఈ నిలిపివేత కొనసాగుతుందని తేల్చి చెప్పారు.సింధూ జలాల ఒప్పందం కుదుర్చుకున్న సమయంలో అధికారంలో ఉన్న పాలకులు భారత రైతుల ప్రయోజనాల కంటే పాకిస్థాన్ ప్రయోజనాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని ఆయన విమర్శించారు. మిగతాది 2లో...

# మరో ఎన్‌కౌంటర్...

**జమ్ముకశ్మీర్‌లో ఇద్దరు ఉగ్రవాదులు హతం**

**పూంచ్ సెక్టార్‌లో ఉదయం ఎన్‌కౌంటర్**

**ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించడంతో భద్రతా దళాలు కాల్పులు**

**ఇద్దరు ముష్కరులు హతం.. వారు లష్కరే తోయిబాకు చెందిన ఉగ్రవాదులుగా అనుమానం**



2లో.



## నింగిలోకి జిఎస్ఎల్‌వి-ఎఫ్6..

**నిసార్ ప్రయోగం సక్సెస్**

తొలి అక్షరం/శ్రీహరికోట, జులై 30:

భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) మరో ప్రయో గాన్ని విజయవంతంగా పూర్తి చేసింది. నిసార్ ఉపగ్రహాన్ని మోసుకెళ్తున్న జిఎస్ఎల్‌వి-ఎఫ్6 రాకెట్ మిగతా2లో...

## రాష్ట్రంలో మరో కొత్త డిస్కమ్ ఏర్పాటు

**కొత్త డిస్కమ్ పరిధిలోకి ఉచిత విద్యుత్ పథకాలు**

**అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశాలు**



తొలి అక్షరం/హైదరాబాద్,జూలై30: రాష్ట్రంలో విద్యుత్ విభాగం ప్రక్షాళన చేసేందుకు అవసరమైన సంస్కరణలు అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో కొత్తగా మరో డిస్కమ్ ఏర్పాటు- చేయాలని, అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కొత్తగా ఏర్పాటు- చేసే డిస్కమ్‌కు వ్యవసాయ ఉచిత విద్యుత్, 200 యూనిట్ల ఉచిత గృహ విద్యుత్, స్కూళ్ళు కాలేజీలకు ఉచిత విద్యుత్ పథకాలన్ని కొత్త డిస్కమ్ మిగతా2లో...

## ఏక్ పోలీస్ విధానం అమలు చేయాలి

**- ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**



2లో.

## తమిళనాడు బిజెపి ఉపాధ్యక్షురాలిగా ఖుష్బూ



2లో.



## 12 బాక్సుల్లో రూ.11 కోట్లు

2లో.

**శంషాబాద్ సమీపంలోని సులోచన ఫార్మ్ గెస్ట్ హౌస్ లో**

**సిట్ అధికారులు సోదాలు**

**ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో హైదరాబాద్ నగరంలోని సోదాలు**

## భారత్‌కు సునామీ ముప్పు లేదు..

**భూకంపం తీవ్రతతో రష్యా, జపాన్, అమెరికా తీర ప్రాంతాలను తాకిన సునామీ**

**భారత్‌కు కూడా సునామీ ముప్పు పొంచి ఉందా? అన్న అనుమానాలు**

**భారత్‌కు ఎలాంటి సునామీ ముప్పు లేదని ఇన్‌కాయిస్ స్పష్టీకరణ**



2లో.

# భారత్‌కు సునామీ ముప్పు లేదు..

## భూకంపం తీవ్రతతో రష్యా, జపాన్, అమెరికా తీర ప్రాంతాలను తాకిన సునామీ

### భారత్‌కు కూడా సునామీ ముప్పు పొంచి ఉందా? అన్న అనుమానాలు

### భారత్‌కు ఎలాంటి సునామీ ముప్పు లేదని ఇన్‌కాయిస్ స్పష్టీకరణ

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, జులై 30:** రష్యాను భారీ భూకంపం కుదిపేసిన విషయం తెలిసిందే. రష్యా తీరంలోని కంచట్కా ద్వీపకల్పంలోని పెట్రోపావ్లోవ్స్క్ తూర్పు దిశగా 136 కిలోమీటర్ల దూరంలో భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రతను 8.8గా గుర్తించారు. ఈ భూకంపం తీవ్రతతో రష్యాతో పాటు జపాన్, అమెరికా తీర ప్రాంతాలను సునామీ తాకింది. ఈ క్రమంలో భారత్‌కు కూడా సునామీ ముప్పు పొంచి ఉందా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై ఇన్‌కాయిస్ (ఇండియన్ నేషనల్ సెంటర్ ఫర్ ఓషన్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్) స్పందించింది. భారత్‌కు ఎలాంటి సునామీ ముప్పు లేదని స్పష్టం చేసింది. హిందూ మహాసముద్ర తీర ప్రాంతాలకు కూడా ఎలాంటి ముప్పు లేదని తెలిపింది. ఈ మేరకు ఇన్‌కాయిస్ 'ఎక్స్' (ట్విట్టర్)లో పోస్టు చేసింది. "కంచట్కా తూర్పు తీరంలో 8.8 తీవ్రతతో భూకంపం వచ్చింది. అనంతరం సునామీ తాకింది. అయితే, దీని కారణంగా భారత్‌కు సునామీ ముప్పు లేదు. హిందూ మహాసముద్ర తీర ప్రాంతాలకు కూడా ఎలాంటి ముప్పు లేదు" అని ఇన్‌కాయిస్ తన ట్వీట్‌లో రాసుకొచ్చింది. ఇక, ఈ భూకంపం తర్వాత రష్యా, జపాన్‌తో పాటు ఉత్తర పసిఫిక్‌లోని పలు తీరప్రాంతాలను సునామీ తాకింది. అమెరికాలోనూ హెచ్చరికలు ఇచ్చారు. హవాయి ద్వీపంలో అప్రమత్తత ప్రకటించారు.

# ఉగ్రవాదం వీడితేనే పాక్‌కు సింధుజలాలు

(మొదటి పేజీ తరువాయి)

నెహ్రూ హయాంలోని తప్పిదాలను సరిదిద్దలేమని గతంలో 60 ఏళ్లు పాలించిన వారు చెబుతూ వచ్చారని, అయితే మోదీ ప్రభుత్వం వాటిని మార్చవచ్చని నిరూపించిందని అన్నారు.ఆర్టికల్ 370 రద్దు, సింధూ జలాల ఒప్పందంపై తీసుకున్న చర్యలు ఇందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. సింధూ జలాల ఒప్పందానికి అవసరమైన మార్పులు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పహల్గామ్ ఉగ్రదాడికి పాల్పడిన ది రెసిస్టెన్స్ ఫ్రంట్‌ను ఐక్యరాజ్యసమితి తొలిసారి తన నివేదికలో ప్రస్తావించిందని ఆయన గుర్తు చేశారు.

# మరో ఎన్‌కౌంటర్..

## జమ్మూకశ్మీర్‌లో ఇద్దరు ఉగ్రవాదులు హతం

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జులై 30:** జమ్మూకశ్మీర్‌లో మరో ఎన్‌కౌంటర్ జరిగింది. పూంచ్ సెక్టార్‌లో ఈ రోజు ఉదయం చోటుచేసుకున్న ఈ ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారు. పహల్గాం దాడిలో పాల్గొన్న ముగ్గురు ముష్కరులను ఆపరేషన్ మహాదేవ్ ద్వారా హత మార్చిన రోజుల వ్యవధిలోనే ఈ ఎన్‌కౌంటర్ చోటుచేసుకోవడం గమనార్హం.పూంచ్ సెక్టార్‌లోని జెన్ ప్రాంతంలో కంచె వెంబడి బుధవారం ఉదయం ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించడంతో భద్రతా దళాలు వెంటనే కాల్పులు జరిపాయి. ఈ ఘటనలో ఇద్దరు ముష్కరులు హతమయ్యారు. వారు లష్కరే తోయిబాకు చెందిన ఉగ్రవాదులుగా భావిస్తున్నారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో ఆపరేషన్ కొనసాగుతున్నట్లు ఆర్మీకి చెందిన వైట్ నైట్ కార్ప్స్ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా వెల్లడించింది.కాగా, సోమవారం ఉదయం దాచిగామ్ నేషనల్ పార్క్ సమీపంలో ఎన్‌కౌంటర్ చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ ఎన్‌కౌంటర్‌లో పహల్గాం దాడిలో పాల్గొన్న ముగ్గురు ఉగ్రవాదులను భద్రతా దళాలు మట్టుబెట్టాయి. ఉదయం 11.30 గంటల సమయంలో దాచిగామ్ నేషనల్ పార్క్ పరిసరాల్లో ముగ్గురు ఉగ్రవాదులను గుర్తించిన భద్రతాదళాలు.. మెరుపు వేగంతో కాల్పులు జరిపాయి. ఈ కాల్పుల్లో ఉగ్రవాది సులేమాన్ షాతో పాటు పహల్గాం దాడికి కారణమైన మరో ఉగ్రవాది యాసిర్ హతమైనట్టు అధికారులు తెలిపారు. ఈ కాల్పుల్లో మరో ఉగ్రవాది అబూ హామ్‌జా కూడా హతమైనట్టు పేర్కొన్నారు. వీరందరూ విదేశీ ఉగ్రవాదులేనని తెలిపారు. ఈ ఆపరేషన్‌లో ఆర్మీ, సీఆర్పీఎఫ్, జమ్ముకశ్మీర్ పోలీసులు పాలుపంచుకొన్నట్టు పేర్కొన్నారు.

# నింగిలోకి జిఎస్‌ఎల్‌వి-ఎఫ్6..


(మొదటి పేజీ తరువాయి)

విజయ వంతంగా నింగిలోకి దూసుకెళ్లింది. నిసార్ ఉపగ్రహాన్ని అనుకున్న సమయంలో నిర్ణీత కక్ష్యలోకి జిఎస్ఎల్‌వి-ఎఫ్6 ప్రవేశపెట్టింది. ఈ ప్రయోగం కోసం 27 గంటల 30 నిమిషాల పాటు కౌంట్‌డౌన్ జరిగింది.'నిసార్' భూమిని అత్యంత ఖచ్చితత్వంతో స్కాన్ చేయగలగే శాటిలైట్. దీని బరువు 2,393 కిలోలు. ఇస్రో, నాసాలు సంయుక్తంగా ఈ శాటిలైట్‌ని రూపొందించాయి. 12 రోజుల్లో భూమిని నిసార్ మ్యాపింగ్ చేయగలదు. ఈ శాటిలైట్ డేటా కోసం 80 సంస్థలు ఒప్పందాన్ని చేసుకున్నాయి. ఈ శాటిలైట్‌లో 12 మీటర్ల ప్రత్యేక రాడార్ యాంటినా ఉంది. నిసార్ హై రెజల్యూషన్ ఫోటోలను అందిస్తుంది. ఈ ఏడాదిలో నిసార్ సేవలు అందుబాటులోకి వచ్చే ఛాన్స్ ఉంది. భూమిని పరిశీలించేందుకు నిసార్‌లో స్వీప్‌సార్ టెక్నాలజీని పొందుపరిచారు. అడవులు, పర్వతాలు. మంచు ప్రాంతాలపై ఇది రీసెర్చ్ చేయనుంది.

# తమిళనాడు బిజెపి ఉపాధ్యక్షురాలిగా ఖుష్బూ

**తొలి అక్షరం/తమిళనాడు, జులై 30:** ప్రముఖ నటి, బిజెపి నాయకురాలు ఖుష్బూ కు పార్టీలో కీలక పదవి దక్కింది. వచ్చే ఏడాది తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యం లో పార్టీ ఆమెను రాష్ట్ర బిజెపి ఉనాధ్యక్షురాలిగా నియమించింది. బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా అంగీకారంతో కొత్త కార్యవర్గాన్ని నియమించినట్లు రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు నయనార్ నాగేం ద్రన్ బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా 14 మంది నియమి తులు కాగా జాబితాలో ఖుష్బూకు చోటు దక్కింది. అలాగే బిజెపి రాష్ట్రప్రధాన కార్యదర్శులుగా ఐదుగురు, కార్యదర్శులుగా 14 మందితో కూడిన జాబితాను నాగేంద్రన్ తన ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. ఖు ష్బూ ప్రస్తుతం జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలిగా, బిజెపి జాతీయ ఎగ్జిక్యూటివ్ సభ్యురాలిగా ఉన్నారు.

# గొర్రెల స్కామ్‌లో మాజీ మంత్రి తలసాని



**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై30:** రాష్ట్రంలో సంచలనం రేపిన గొర్రెల పంపిణీ స్కామ్ కేసులో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాజీ ఓఎస్డీ గుండమరాజు కల్యాణ్ కుమార్‌ను ఇడి అధికారులు బుధవారం తమ అదుపులోకి తీసుకున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన రూ. 700 కోట్ల గొర్రెల పంపిణీ స్కామ్‌లో మనీ లాండరింగ్ జరిగిందన్న ఫిర్యాదులపై ఇడి సోదాలు నిర్వహించింది. హైదరాబాద్‌లో ఎనిమిది చోట్ల ఇడి సోదాలు చేపట్టింది. ఈ సోదాలలో కల్యాణ్ ఇంట్లో ఇడి అధికారులు పెద్ద మొత్తంలో నగదు , పలు డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు. నగదు లెక్కించడానికి నోటు లెక్కింపు మెషీన్లను కూడా వినియోగించారు.తలసాని శ్రీనివాస్ యాద వ్‌కు కల్యాణ్ కుమార్ ఓఎస్డీగా ఉన్న సమయంలో గొర్రెల పంపిణీ పథకంలో అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలున్నాయి. ఇతర అధికారులు , మధ్యవర్తులతో కలిసి అతను నిధుల దుర్వినియోగం చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. బిఆర్ఎస్ ప్రభుత్వం 2017లో గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం కింద గొర్రెలను సబ్సిడీ రేట్లతో అందించింది.అయితే, ఈ వ్యవహారంలో భారీ అవినీతి జరిగినట్లు ఆరోపణలు రావడంతో ఎసిబి దర్యాప్తు చేపట్టింది. వారి ప్రాథమిక దర్యాప్తులో ఈ స్కామ్‌లో దాదాపు రూ. 700 కోట్ల నిధులు దుర్వినియోగమైనట్లు వెల్లడైంది. నకిలీ బ్యాంకు ఖాతాలు, షెల్ వెండర్ల ద్వారా నిధులు మళ్లించినట్టు తేలింది.

# 12 బాక్సుల్లో రూ.11 కోట్లు

**తొలి అక్షరం/శంషాబాద్, జులై 30:** ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. సిట్ అధికారులు నిందితుల నివాసాలు, కార్యాలయాల్లో సోదాలు జరుపుతూ ఈరోజు వేకువజామున భారీగా నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో నిందితుడు రాజ్ కెసిరెడ్డి సూచనల మేరకు 12 బాక్సుల్లో భద్రపరిచిన రూ.11 కోట్ల నగదును అధికారులు సీజ్ చేశారు.కేసులో ఏ40గా ఉన్న వరుణ్ పురుషోత్తం ఇచ్చిన సమాచారం ఆధారంగా శంషాబాద్ మండలంలోని కాచారం గ్రామంలో ఉన్న సులోచన ఫార్మ్ గెస్ట్ హౌస్‌లో సిట్ అధికారులు తనిఖీలు చేసి ఈ మొత్తాన్ని స్వాధీనం చేసుకున్నారు.ఏ1 రాజ్ కెసిరెడ్డి ఆదేశాల మేరకు ఏ40 వరుణ్, ఏ12 చాణక్య ఈ రూ.11 కోట్లు దాచినట్లు సిట్ విచారణ సందర్భంలో



అంగీకరించారు. 2024 జూన్‌లో ఈ మొత్తం దాచినట్లుగా అధికారులు గుర్తించారు. నిందితుల సమాచారంతో సిట్ అధికారులు హైదరాబాద్ నగరంలో పది ప్రాంతాల్లో తనిఖీలు చేస్తున్నారు.

**విజయవాడ సిట్ కార్యాలయానికి వరుణ్ పురుషోత్తం**

ఏపీ మద్యం కుంభకోణం కేసులో ఏ40గా ఉన్న వరుణ్ పురుషోత్తంను విజయవాడ సిట్ కార్యాలయానికి తరలించారు. నిన్న దుబాయ్ నుంచి వచ్చిన ఆయనను శంషాబాద్ విమానాశ్రయంలో సిట్ అధికారులు అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. ఏపీ లిక్కర్ స్కామ్‌లో రాజ్ కెసిరెడ్డి గ్యాంగ్‌లో వరుణ్ పురుషోత్తం కీలక వ్యక్తి. ఆయనపై విజయవాడ కోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్ సైతం జారీ చేసింది. వరుణ్ పురుషోత్తం నేరాన్ని అంగీకరించి నిజాలు బయటపెట్టడంతో మద్యం కుంభకోణానికి చెందిన భారీ నగదు నిల్వల విషయం వెలుగులోకి వచ్చింది. ఆయన వాంగ్మూలం ఆధారంగా హైదరాబాద్ శివారులో పట్టుబడిన రూ. 11కోట్ల నగదును విజయవాడకు చేర్చారు. మరింత సమాచారం కోసం వరుణ్ పురుషోత్తంను సిట్ అధికారులు విచారిస్తున్నారు.

# స్థానిక విజయం లక్ష్యంగా కాంగ్రెస్ వ్యూహం

(మొదటి పేజీ తరువాయి)

క్వార్టర్‌లో సమావేశమయ్యారు.పది ఉమ్మడి జిల్లాల పార్టీ ఇన్‌ఛార్జిలు, పార్లమెంటు వారీగా నియమితులైన ఇన్‌ఛార్జిలుగా నియమితులైన ఉపాధ్యక్షులు, పిసిసి ప్రధాన కార్యదర్శులు, జిల్లా పార్టీ అధ్యక్షులకు దిశానిర్దేశం చేశారు. పాదయాత్రలో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా చూడాలని, జన సమీకరణ, భారీ ఏర్పాట్లు-, పెద్ద ఎత్తున కార్యకర్తల సమావేశం ఏర్పాటు- చేయడం గురించి మీనాక్షి సూచన చేశారు. ఈ నెల 31న రంగారెడ్డి జిల్లా పరిగిలో సాయంత్రం 5 గంటలకు పాదయాత్రకు ఆమె శ్రీకారం చుట్టనున్నారు. మీనాక్షి నటరాజన్‌తో పాటు- పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా పార్టీ నాయకులు, వివిధ కార్పోరేషన్ల చైర్మన్లు పాదయాత్రలో పాల్గొంటారు. దీనిని విజయవంతం చేయాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అలాగే పార్టీ నాయకులను, కార్యకర్తలు ఆమె పరుగులు పెట్టిస్తున్నారు. ఈ క్రమంలో హైకోర్టు ఆదేశాల మేరకు సెప్టెంబర్‌లోగా స్థానిక ఎన్నికలు పూర్తి చేయాల్సి ఉంది. అయితే మీనాక్షి పాదయాత్ర కాంగ్రెస్ పార్టీకి ఏ మాత్రం ఉపయోగ పడుతుందో చూడాలి.

# రాష్ట్రంలో మరో కొత్త డిస్కమ్ ఏర్పాటు

(మొదటి పేజీ తరువాయి)

పరిధిలోకి తీసుకు రావాలని సూచించారు. రాష్ట్రమంతా ఒకే యూనిట్ గా కొత్త డిస్కమ్ పరిధి ఉండాలని ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. దీంతో ఇపుడున్న డిస్కమ్‌ల పనితీరు మెరుగుపడుతుందని, జాతీయ స్థాయిలో రేటింగ్ పెరుగుతుందని అన్నారు. డిస్కమ్‌ల ఆర్థిక స్థితి గతులను మెరుగుపరిచేందుకు సంస్కరణలు తప్పనిసరని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. డిస్కమ్‌ల పునరవ్యవస్తీకరణతో పాటు- విద్యుత్ సంస్థలపై ఇప్పుడు ఉన్న రుణ భారం తగ్గించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. రుణాలపై వడ్డీ భారం తగ్గించేందుకు వెంటనే ప్రణాళిక సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. 10 శాతం వరకు వడ్డీ పై తీసుకున్న రుణాలతో డిస్కమ్ లు డీలా పడ్డాయని.. ఈ రుణాలను తక్కువ వడ్డీ ఉండేలా రీ స్ట్రక్చర్ చేసుకోవా లన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలతో పాటు- ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ విద్యుత్ వినియోగాన్ని అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ ఎ÷-లాంట్స్ ఏర్పాటు- చేయాలని, జిల్లాలవారీగా అనువైన భవనాలను గుర్తించే బాధ్యతను ఆయా జిల్లాల కలెక్టర్లకు అప్పగించాలని అధికారులకు సూచించారు. యుద్ధ ప్రాతిపదికన అందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఇంధన శాఖపై జూబ్లీహిల్స్ నివాసంలో అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్ష నిర్వహించారు. ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, సీఎండీ హరీష్, సీఎండీ ముషారఫ్, సీఎండీ వరుణ్ రెడ్డి, సింగరేణి సీఎండీ బలరాం, అనిల్, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశం లో పాల్గొన్నారు.

# ఏక్ పోలీస్ విధానం అమలు చేయాలి:ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై30:** రాష్ట్రంలో ఏక్ పోలీస్ విధానం తీసుకువస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని అమలు చేయాలని బీఆర్ఎస్ నేత డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. తెలంగాణలో ఏక్ పోలీస్ విధానం అమలుచేయాలని కానిస్టేబుళ్లు గతంలో నిరసన తెలిపారని అన్నారు. తెలంగాణ భవన్‌లో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏక్ పోలీసు విధానం కావాలని ఆందోళన చేసిన పదిమందిని పోలీసు ఉన్నతాధికారులు డిస్మిస్ చేశారని అన్నారు. కానిస్టేబుళ్లు తల్లిదండ్రులకు, భార్య, పిల్లలకు దూరంగా ఉండి తెలంగాణ స్పెషల్ పోలీసులు పని చేశారని అన్నారు. స్పెషల్ పోలీసులకు నెలకు ఎనిమిది రోజులు లీవ్ ఉండేదని, కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక నెలకు నాలుగు రోజులు మాత్రమే సెలవు ఇస్తామని చెప్పారని తెలిపారు. దీనిపై సీఎం రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ప్యాలెస్‌కు కానిస్టేబుల్స్‌ను పిలిపించి మాట్లాడలేదని, ఎలాంటి విచారణ లేకుండా పదిమంది స్పెషల్ కానిస్టేబుళ్లను డిస్మిస్ చేశారని ఆరోపించారు.పోలీసు శాఖ మిగతా శాఖలకంటే



విభిన్నంగా పనిచేస్తుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, డీజీపీ మానవతా దృక్పథంతో వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. డిస్మిస్ అయిన పదిమంది కానిస్టేబుళ్ల కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేయలేదని, పోలీసు ఉన్నతాధికారులను దూషించలేదని అన్నారు. ఈ వ్యవహారంలో మొత్తం 39 మంది స్పెషల్ కానిస్టేబుల్స్ ను సస్పెండ్ చేశారని అన్నారు. కేసీఆర్ హయాంలో 50 వేల పోలీసు ఉద్యోగాలు ఇచ్చారని గుర్తు చేశారు. స్పెషల్ కానిస్టేబుల్స్ శ్రీమంతులు కాదన్న ఆయన పది కుటుంబాలు రోడ్డున పడ్డాయని తెలిపారు. తెలంగాణ పోలీసు శాఖకు కేసీఆర్ అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని, కమాండ్ కంట్రోల్ రూమ్ ను కేసీఆర్ హయాంలోనే కట్టారని అన్నారు. కానిస్టేబుళ్లను ముందుపెట్టి రాజకీయాలు చేయాలనే ఆలోచన బిఆర్ఎస్‌కి లేదని అన్నారు. **డిస్మిస్ అయిన కానిస్టేబుళ్ల కుటుంబాలు కేటీఆర్ కలిస్తే తప్పు ఏమిటి..?** ప్రభుత్వం డిస్మిస్ చేసిన కానిస్టేబుళ్ల కుటుంబాలను కేటీఆర్ కలిస్తే తప్పు ఏమిటని ప్రవీణ్‌కుమార్ ప్రశ్నించారు. రూల్స్ ఎగ్జామిన్ చేసి డిస్మిస్ చేసిన పదిమంది స్పెషల్ కానిస్టేబుళ్లను తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. స్పెషల్ కానిస్టేబుల్స్‌పై ఎక్కడ క్రిమినల్ కేసులు బుక్ కాలేదని, రేవంత్ రెడ్డి ప్రతిదాన్ని రాజకీయకోణంలో చూడవద్దని హితవు పలికారు. గర్భిణీ స్త్రీలు సైతం స్పెషల్ కానిస్టేబుల్స్ కోసం రోడ్డు ఎక్కారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో సమస్యలు ఉన్న ప్రతి ఉద్యోగి తెలంగాణ భవన్‌కు రావాలని ఆయన కోరారు.

# ఐదు రోజుల్లో రైతులకు 500 రూపాయల బోనస్

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి

**తొలి అక్షరం/ఖమ్మం,జూలై30:** రాబోయే ఐదు రోజుల్లోనే రైతులకు ధాన్యం కొనుగోలుకు 500 రూపాయల బోనస్ ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి బాట కార్యక్రమంలో పాల్గొన్న రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా 16 లక్షల మంది లబ్ధిదారులని పొందుపరిచామని వెల్లడించారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేకపోయిందని విమర్శించారు. ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన 18 నెలల కాలంలోనే రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షల ఆరువేల పైచిలుకు రేషన్ కార్డులు పంపిణీ చేశామని చెప్పారు. సున్నా వడ్డీతో 65 లక్షల మంది మహిళలకు రూ. 25 వేల కోట్ల రుణాలు ఇచ్చామని చెప్పారు. గతంలో డ్వాక్రా గ్రూప్ సభ్యురాలుగా 18 సంవత్సరాలు ఉన్న మహిళలకు మాత్రమే అవకాశం




ఇచ్చేవారని.. 60 సంవత్సరాలు నిండిన వృద్ధులకు అవకాశం ఇవ్వలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం 18 సంవత్సరాల నుంచి 15 సంవత్సరాలకే తగ్గిస్తూ 60 సంవత్సరాల వయసుని 65వ సంవత్సరాలకు పెంచుతూ జీవో ఇచ్చిందని తెలిపారు. కోటి మంది మహిళలని కోటీ-శ్వరులు చేయటమే మన ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. ఉచిత బస్సు ప్రయాణానికి ఐదువేల కోట్లు అదనంగా ఖర్చు చేస్తూ భారంగా భావించటం లేదని.. ప్రతి అర్హుడికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే బాధ్యత తనదన్నారు. పేదల ఇంటి పెద్ద కొడుకు లా తాను ప్రజలతో ఉంటానని హామీ ఇచ్చారు.

# ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ కార్యక్రమానికి హాజరైన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి

● నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ జూలై 30:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు బొమ్మెర కిరణ్, భూమి పూజ కార్యక్రమానికి హాజరైన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భక్కి అశోక్,డిసిసి ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదునూరి సాయికృష్ణ,నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్,మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, ఓబీసీసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, నెక్కొండ రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ కోశాధికారి కెవి సుబ్బారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పోలిశెట్టి భాను,యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షులు సింగం ప్రశాంత్, నెక్కొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, కొత్తపల్లి రత్నం, రమేష్ బ్లాక్ కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు రామారావు శిరీష రాము,రామాలయ కమిటీ డైరెక్టర్ కొత్తకొండ గణేష్,ఇదినూరి దిలీప్ కక్కర్ల నాగయ్య, కక్కర్ల ఐలయ్య పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి

● నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ జూలై 30:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన మహాలక్ష్మి ఐరన్ హార్డ్వేర్ జితేందర్ రెడ్డి వారి గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భక్కి అశోక్,డిసిసి ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదునూరి సాయికృష్ణ,నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు ఓబీసీసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, నెక్కొండ రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ కోశాధికారి కెవి సుబ్బారెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పోలిశెట్టి భాను,యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షులు సింగం ప్రశాంత్,నెక్కొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,కొత్తపల్లి రత్నం రమేష్,బ్లాక్ కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు రామారావు శిరీష రాము రామాలయ కమిటీ డైరెక్టర్ కొత్తకొండ గణేష్ ఇదినూరి దిలీప్ కక్కర్ల నాగయ్య కక్కర్ల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ అనిల్ కుమార్



**తొలి అక్షరం/పెద్దవంగర జులై 30:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టంలో దరఖాస్తు చేసుకున్న రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ అనిల్ కుమార్ అన్నారు. బుధవారం తాసిల్దార్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులను, పెండింగ్ రికార్డులను పరిశీలించి రెవెన్యూ సిబ్బందికి తగు సూచనలు చేశారు. రైతులు ప్రజలు వివిధ కారణాలతో తాసిల్దార్ కార్యాలయానికి వస్తూ ఉంటారని, వారి సమస్యను వెంటనే గుర్తించి పరిష్కరించాలని, వారిని కార్యాలయాల చుట్టూ తిప్పించుకోవద్దని హెచ్చరించారు. భూభారతి చట్టంలో సాదా బైనామా, సర్వే నెంబర్ తప్పితం, వ్యక్తుల పేర్ల మార్పిడి పంటి దరఖాస్తుల క్షుణ్ణంగా పరిశీలించి వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ మహేందర్, రెవెన్యూ సిబ్బంది లస్కర్, పర్వీన, స్వరూప, పాష తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో పౌర హక్కుల దినోత్సవం

● నెక్కొండ మండల డిప్యూటీ తాసిల్దార్ పల్లకొండ రవి




**తొలి అక్షరం/నెక్కొండ జూలై 30:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని చిన్నకొర్పోల్, చెరువు ముందు తండా లో పౌర హక్కుల దినోత్సవం తేదీ 30/7/2025.నెక్కొండ మండలం చెరువు ముందు తండా నందు పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమం ఉదయం 11 గంటలకు ఎస్టి కాలనీ ప్రజల సమక్షంలో గ్రామసభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హాజరైన వారి వివరాలు:పల్లగొండ రవి డిప్యూటీ తాసిల్దార్ నెక్కొండ, వి, ప్రవీణ్ కుమార్ ఎంపీడీవో నెక్కొండ, ఏ,నాగరాజు ఎం ఏ ఓ నెక్కొండ, కే,రాజేష్ జూనియర్ అసిస్టెంట్, వి వెంకటయ్య సి సి ఐ కే పి, బి సురేష్ పంచాయతీ సెక్రెటరీ చిన్న కొర్పోల్, బీ, అరుణ ఏ డబ్ల్యు టి, ఈ ప్రసన్న వి ఓ ఏ, కె.కవిత ఆశ చిన్న కొర్కోల్,ఈ ప్రవళిక ఎం ఎల్ హెచ్, పి,శోభన్ బాబు ఎం పి హెచ్ ఏ (ఎం), పి శ్రీనివాసచారి (సిఆర్పి ఎంఈఓ ఆఫీస్) నెక్కొండ. జి భాగ్యమ్మ ఐసిడిఎస్ సూపర్వైజర్, కే, సమ్మయ్య ఎం పి యు పి ఎస్ చిన్న కోర్పోల్, చెరువు ముందు తండా మాజీ సర్పంచ్ బాలు నాయక్, గ్రామస్తులు బాలు, బిక్కు, రామచందర్, సుందర్, బద్రు, ఈరియా, చెరువు ముందు తండా నాయకులు పాల్గొన్నారు.

# నేర పరిశోధనలు తెలుసుకోవడం సులభతరం

● మొబైల్ ఫోరెన్సిక్ వ్యాన్ ప్రారంభించిన జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకాన్







**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జులై 30:** మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖకు చెందిన మొబైల్ ఫోరెన్సిక్ వ్యాన్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకాన్ ఐపిఎస్ బుధవారం అధికారికంగా ప్రారంభించారు. ఎస్పీ మాట్లాడుతూ,ఇంతకుముందు జిల్లా స్థాయిలో ప్రాంతీయ ప్రయోగశాల (రీజినల్ లాబోరేటరీ) అందుబాటులో లేకపోవడం వల్ల దర్యాప్తు ప్రక్రియలో కొన్ని పరిమితులు ఉండేవి.మొబైల్ ఫోరెన్సిక్ వ్యాన్ అందుబాటులోకి తెచ్చిన సందర్భంగా ఆధునిక టెక్నాలజీని ఉపయోగించి మరింత సమర్ధవంతంగా, వేగవంతంగా నేర పరిశోధనలు చేయడం సాధ్యమవుతుంది" అని తెలిపారు. **ఆన్-సైట్ ఆధారాల సేకరణ:** నేర స్థలాలకు వెంటనే చేరుకుని, ఆధారాలను తక్షణమే సేకరించడానికి వీలుగా ఈ వ్యాన్ రూపొందించబడింది. **మెరుగైన దర్యాప్తు:** సంఘటన స్థలంలోనే ప్రాథమిక ఫోరెన్సిక్ పరిశోధనలు చేయడం.సెంట్రల్ ఫోరెన్సిక్ ల్యాబ్‌తో కమ్యూనికేషన్ లింక్‌లు ఏర్పాటుచేయడం ద్వారా రియల్ టైమ్ డేటా మార్పిడి నిపుణుల మార్గదర్శకత లభించగలదు.ఈ వ్యాన్ ద్వారా నేర దర్యాప్తులో వేగం, ఖచ్చితత్వం, న్యాయపరమైన ఆధారాల సమకూర్పులో నాణ్యత మెరుగవుతుంది. ప్రజల రక్షణకు ఇది ఒక ముందడుగు అని జిల్లా ఎస్పీ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో డి సి ఆర్ బి సిఐ సత్యనారాయణ, ఆర్ ఐ భాస్కర్, ఫింగర్ ప్రింట్ ఎస్ఐ శివ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగులకు, వృద్ధులకు, వితంతువులకు పెన్షన్ల పెంచాలి..



**తొలి అక్షరం/నర్సింహులపేట జులై 30:** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు,నరసింహులపేట మండల కేంద్రంలో వి హెచ్ పి ఎస్.మండల కమిటీ సమావేశం మండల ఇన్చార్జి జెర్రిపోతుల నారాయణ అధ్యక్షతన జరిగింది, ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వి హెచ్ పి ఎస్. జిల్లా అధ్యక్షులు ఎండి పాషాలి హాజరై మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఫెన్షన్ దారులతో ఓట్లు వేయించుకొని గద్దెనెక్కి కూర్చుని ఇప్పుడు ఫెన్షన్ పెంచకుండా మోసం చేస్తున్నారని మంది పడ్డారు ,ఆగస్టు 13 నఛలో హైదరాబాద్ లో జరగబోయే మహాగర్జన కు మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న వికలాంగులు, వృద్ధులు, వితంతువులు,చేయూత ఫెన్షన్ దారులను ఏకం చేసి ఫెన్షన్ దారుల మహాగర్జన సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో బానోతు లక్ష్మ, దేవసింగ్ ,నారాయణ, కమిలి ,సరోజ, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు,

# పని గంటల పెంపుకు వ్యతిరేకంగా నేడు జిల్లా కేంద్రంలో ప్రదర్శన, ధర్నా



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జులై 30:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని గంటల పెంపుకు వ్యతిరేకంగా జూలై 31న జిల్లా కేంద్రం లో ప్రదర్శన, ధర్నాలు జయప్రదం చేయాలని....ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు కార్యదర్శులు కొత్తపల్లి రవి, బిళ్ళ కంటి సూర్యం....జిల్లా కేంద్రంలోని వివేకానంద సెంటర్లోని మున్సిపాలిటీ కార్మికులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వం 282 జీవోను విడుదల చేస్తూ రాష్ట్రంలోని 60 లక్షల మంది కార్మికులను పారిశ్రామిక పెట్టుబడిదారీ వర్గం దోచుకోవటానికి పని గంటలు పెంచారని అన్నారు. 8 గంటల పని నుండి నేడు 10 గంటల వరకు ఎవరికి మేలు చేస్తుందని అన్నారు. 8 గంటల పని అమలు కోసం దేశవ్యాప్తంగా ఎన్నో కార్మిక వర్గ పోరాటాలు జరిగాయని ఎంతోమంది కార్మికులు తమ ప్రాణాలను అర్పించారని ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ల అమలులో భాగంగా ప్రజా పరిపాలన అంటూనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం కార్మిక వర్గంపై భారాన్ని మోపటం ద్వంద అవకాశవాద వైఖరిని తెలియజేస్తుందని వారు అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జూలై 31న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో కార్మిక ప్రదర్శన, ధర్నా నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ ధర్నాలో అన్ని వర్గాల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని తమ నిరసన తెలియజేయాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, వీరన్న, వెంకన్న, లక్ష్మి వీరమ్మ పద్మ పాల్గొన్నారు...

# టీఎంజేఏ తొర్రూర్ డివిజన్ అధ్యక్షులు గౌరవ సలహాదారులుగా గుండాల బిక్షం ఎన్నిక






**తొలి అక్షరం/నరసింహులపేట: జూలై 30:** తెలంగాణ మాల జర్నలిస్టు అసోసియేషన్ తొర్రూర్ డివిజన్ గౌరవ సలహాదారులుగా మండల కేంద్రానికి చెందిన జర్నలిస్ట్ గుండాల బిక్షం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంద శ్రీనివాస్, బేతమల్ల సహదేవ్ తెలిపారు. మంగళవారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలో జరిగిన ఎన్నికల్లో బిక్షం ను డివిజన్ గౌరవ సలహాదారులుగా ఎన్నుకున్నామన్నారు. ఈ సందర్భంగా గుండాల బిక్షం మాట్లాడుతూ.దళిత జర్నలిస్టుల హక్కుల కోసం,టీఎంజే అసోసియేషన్ బలోపేతం కృషి చేస్తానని అన్నారు.తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు చంద శ్రీనివాస్,బేతమల్ల సహదేవ్,గౌరవ అధ్యక్షులు బొడ్డు అశోక్ తో పాటు జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# గోల్డెన్ జూబ్లీ కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి

- నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ జూలై 30:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణ వాస్తవ్యులు రావుల రవీందర్ రెడ్డి -వినోద ల గోల్డెన్ జూబ్లీ కార్యక్రమం లో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి,నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, నెక్కొండ పట్టణకాంగ్రెస్ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ, రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ కోశాధికారి కొల్లి వెంకటసుబ్బారెడ్డి,మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మెట్టు నర్సింహా రెడ్డి,సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతి రెడ్డి,గుంటుపల్లి ప్రభాకర్ రావు,చల్లా పాపి రెడ్డి, మేరుగు విజయ్,సంగని వెంకన్న, వడ్డే సంతోష్‌లు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి



**తొలి అక్షరం/నెక్కొండ జూలై 30:** వరంగల్ జిల్లా నల్లబెల్లి వాస్తవ్యులు సీనియర్ న్యాయవాది నీలా శ్రీధర్ రావు వారి మేనకోడలు అక్షిత-సాహిత్ కుమార్ వివాహ వేడుకకి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆయనతోపాటు నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, పెండెం రామానంద్,నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,డిసిసి ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయికృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి తదితరులు నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# ఏజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేత

**తొలిఅక్షరం/యాదాద్రి భువనగిరి:** వలిగొండల మండల కేంద్రాన్ని చెందిన రెడ్ల రేపక గ్రామం కందుల శివాజీ హైదరాబాదులోని ఓ కంపెనీలో ఉద్యోగం చేస్తుండగా ప్రమాదవశాత్తు గ్యాస్ లీకేజీ గ్యాస్ లీకేజీ శరీరానికి తీవ్ర గాయాలయ్యాయి అతనిని రామంతాపూర్ లోని మ్యాట్రిక్స్ హాస్పిటల్లో చేర్పించారు ఆ విషయం తెలుసుకున్న ఎలిమినేట్ జంగారెడ్డి ఫౌండేషన్ అధినేత బాధితులు హాస్పిటల్ కి వెళ్లి పరమార్శించి అతనికి ఆర్థిక సాయం అందజేశారు అతని టీం సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు..



## మహాత్మా జ్యోతి పూలే పాఠశాలని సందర్శించిన ప్రభుత్వ విప్





**తొలి అక్షరం/దంతాలపల్లి జులై 30:** దంతాలపల్లి మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతి పూలే పాఠశాలని సందర్శించి విద్యార్థులకు అందించే భోజనాలను పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రు నాయక్.ఈ కార్యక్రమంలో పాల్గొన్న AMC వైస్ చైర్మన్ తౌర్రూర్, దంతాలపల్లి మండల అధ్యక్షులు గుగులోత్ భట్టు నాయక్, మండలంలోని జిల్లా నాయకులు, మండలనాయకులు, యువజన నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు,BLAలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన పట్టు వస్త్రాలంకరణలో హాజరైన గ్రామ పెద్దలు



**తొలి అక్షరం/రామన్నపేట జులై 30:** రామన్నపేట మండలం నీర్నంల గ్రామానికి చెందిన దొంతర బోయిన వెంకన్న రాధిక కుమార్తె కుమారుల నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ పెద్దలు ముత్యాల రవి దాసరి నరసింహ పబ్బు హుస్సేన్ ముత్యాల సాయిలు సుర్వి. సత్తయ్యసుర్వి .వెంకన్న నోముల శంకర్ కోయగురి సైదులు తదితరులు పాల్గొన్నారు

## దుబ్బాకలో ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన రామన్నపేట ఎంపీడీవో



**తొలి అక్షరం/రామన్నపేట జూలై 30:** దుబ్బాక గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు పరిశీలించిన రామన్నపేట ఎంపీడీవో ఏ రాములు మాట్లాడుతూ ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేసువాలని లబ్ధిదారులకు సూచించారు. ఆయన వెంట ఎంపీవో, ఏపీవో వెంకన్న, పంచాయతీ కార్యదర్శి ఉన్నారు.

## ఆలేరు 6వ వార్డు మున్సిపాలిటీలో రేషన్ కార్డుల పంపిణీ

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 30:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ 6వ వార్డ్ బహదూర్ పేటలో బుధవారం రోజు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది. మున్సిపల్ కమిషనర్ వార్డ్ ఆఫీసర్ లావణ్య మరియు ఆలేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు లు ఎంఎ ఏజాస్, వార్డ్ అధ్యక్షులు వట్టిపల్లి శ్రీనివాస్, కూళ్ల నర్సింహులు, 6వ వార్డ్ కాంటెస్టెడ్ కౌన్సిలర్ అంగిడి ఆంజనే యులు, వట్టిపల్లి సిద్దిమల్లయ్య, కూళ్ల సిద్దులు, వట్టిపల్లి సిద్దిరా జు, వట్టిపల్లి రాములు, కూళ్ల బిక్షపతి, బహదూర్ పేట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.




## కొందుర్గు మండలం పర్వతాపూర్ గ్రామ బీసీ సేన నూతన కమిటీ

● బీసీ సేన అసెంబ్లీ అధ్యక్షుడు కత్తి చంద్రశేఖర అప్ప



**తొలి అక్షరం/కొందుర్గు, జులై 30:** బీసీలు చైతన్యంతో ముందడుగు వేసి రాజకీయంగా ఇంటింటా ఎదగాలని బీసీ సేన అసెంబ్లీ అధ్యక్షుడు కత్తి చంద్రశేఖర అప్ప అన్నారు. కొందరు మండలం పర్వతాపూర్ బీసీ సేన గ్రామ కమిటీని ఆ మండల అధ్యక్షుడు ఐలాపురం రమేష్, ఉపాధ్యక్షుడు గౌరీ శంకర్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా డబ్బా అంజనేయులు, ఉపాధ్యక్షుడిగా కాస శ్రీశైలం, ప్రధాన కార్యదర్శిగా శ్రీకాంత్ గౌడ్, కార్యదర్శిగా కాస శేఖర్, కోశాధికారిగా కర్రోల్ల కృష్ణ ఎన్నికయ్యారు. ఇక మండల విభాగంలో ఆశ మహేందర్, మరాటి మల్లేష్, అశోక్ గౌడ్, మరాటి సురేష్ కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అసెంబ్లీ అధ్యక్షుడు మాట్లాడుతూ బీసీలను చైతన్యవంతంగా ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం పల్లె నుంచి పట్టణం వరకు జరుగుతుందని వివరించారు. అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి భూషం నరేష్ మాట్లాడుతూ బీసీలు అన్ని రంగాలలో ఎదగాలని, వారికి బీసీ సేన అండగా ఉంటూ ముందుకు తీసుకు వెళుతుందని స్పష్టం చేశారు. బీసీ సేన నేతలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న జనగామ జిల్లా ఆర్టీఏ( రిజినల్ ట్రాన్స్పోర్ట్ ఆతరిటీ )మెంబర్ చిలివేరు అభిగౌడ్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 30:** భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు జనగామ నియోజకవర్గం నర్మేట్ట మండలం హన్మంతాపూర్ గ్రామములో నూతనంగా నిర్మించిన "శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లీ" అమ్మవారిని గ్రామ గౌడ సంఘం సభ్యుల ఆహ్వానం మేరకు వెళ్లి దర్శించుకొని 10,000 వేల రూపాయలు గుడికి చందా ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా గౌడ కులస్థులు అన్ని రంగాల్లో రాణించాలని అమ్మ వారి కృప,కటాక్షములతో వర్షాలు సకాలంలో పడి పంటలు బాగా పండి ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని అమ్మవారికి మొక్కులు చెల్లించుకోవడం జరిగింది. అనంతరం గౌడ సంఘం సభ్యులు శాలువాతో సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద గౌడ్ దూసరి సిద్ది రాజయ్య , గౌడ సంఘం సభ్యులు వెంకటేష్ గౌడ్,శంకర్ గౌడ్, సిద్దులు గౌడ్, ఉపేందర్ గౌడ్,హరిగోపాల్ గౌడ్, స్వామి గౌడ్, సురేష్ గౌడ్, వేణు గౌడ్, చంద్రమౌళి గౌడ్, రమేష్ గౌడ్, రజినీకాంత్ గౌడ్, కిరణ్ గౌడ్, సతీష్ గౌడ్, పవన్ గౌడ్, రాజుగౌడ్,రాంనర్సయ్య గౌడ్, నరహరి గౌడ్, ఆంజనేయులు గౌడ్, గ్రామ పెద్దలు, యువజన సంఘము సభ్యులు ఉన్నారు.

## తాడిచెట్టుపై నుంచి జారిపడి గీత కార్మికుడు గొడిసెల శ్రీరాములు మృతి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 30:** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం దూది వెంకటాపురం గ్రామానికి చెందిన గీత కార్మికుడు గొడిసెల శ్రీరాములు గౌడ్ వృత్తిలో భాగంగా బుధవారం రోజు ఉదయం తాడిచెట్టు ఎక్కి మేరవేయు చుండగా ప్రమాదవశాత్తు మోకుజారి తాటి చెట్టుపై నుంచి జారీ కింద పడి అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. వారి మృతికి కల్లుగీత కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ తరపున , శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి కుటుంబానికి సానుభూతిని తెలుపుతూ ప్రభుత్వం ద్వారా 5 లక్షలు రూపాయలు ఎక్స్ గ్రేషియ మంజూరు చేయాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి బొలగాని జయరాములు ఎక్సైజ్ ఉన్నతాధికారులను కోరుతున్నారు.

## లింగ సమానత్వంపైన మహిళలకు అవగాహన





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 30:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం రాయపల్లి గ్రామంలో నీడ్స్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ కానుగంటి శ్రీశైలం వీలిడ్ ప్రాజెక్టులో భాగంగా యూత్ క్యాంపెయినింగ్ జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా చిత్తరంజన్ హాజరై యువతకు లింగ సమానత్వం గురించి చెపుతూ మహిళలలు ఎలా అసమానతలకు గురి అవుతున్నారో అవగాహన కలిపించారు.నీడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం మాట్లాడుతూ యువత ప్రభుత్వం ద్వారా వచ్చే పధకాలను దుర్వినియోగం చేయొద్దు అని చెప్పారు. యువత అభివృద్ధి చెందితే భారత దేశం అభివృద్ధి చెందుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో వీలిడ్ తెలంగాణ రాష్ట్ర కో ఆర్డినేటర్ శిరీష యూత్ లీడర్ లు మరియు సభ్యులు పాల్గొన్నారు.

## నీల మదన్న స్ఫూర్తితో పేదింటి పెళ్లికి సహాయం

● సహాయం అందజేసిన నీల మధు యువసేన, యువ నాయకుడు, తెలంగాణ పోరాట సమితి అధికార ప్రతినిధి శ్రీధర్ వర్మ ముదిరాజ్





**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 30:** తమ అభిమాన నాయకుడే వారికి స్ఫూర్తిగా, ఆయన సూచించిన మార్గమే తమకు రాజమార్గంగా, ఆయన చెప్పిన మాటలు తమకు ఆదర్శంగా తీసుకొని నీలం మధు యువసేన అనేక మైనటువంటి సేవా కార్యక్రమాలు చేపడుతుంది. అలాంటి కార్యక్రమాల్లో భాగంగా ఈరోజు నీలం మధు యువసేన, తెలంగాణ పోరాట సమితి ముదిరాజ్ అధికార ప్రతినిధి ఏవీఎం శ్రీధర్ వర్మ ముదిరాజ్ ఒక నిరుపేద కుటుంబం యొక్క పెళ్లికి తనకు తోచిన ఆర్థిక సహాయంగా పెళ్లికి అవసరమైనటువంటి నిత్యావసర వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ వర్మ ముదిరాజ్ మాట్లాడుతూ అనేక సందర్భాలలో, ఎన్నో మీటింగ్లలో, అనేక కార్యక్రమాల్లో తమ అభిమాన నాయకుడు నీలం మధు మనం అందరికీ ఆదర్శంగా ఉండాలంటూ, అవసరమైన వారికి తోచిన సహాయ సహకారాలు అందించాలని ఎప్పుడు సూచిస్తుంటారని, ఆ సహాయ సహకారాలను మనం దైవ సమానంగా భావించాలని ఎప్పుడు చెబుతూ ఉంటారని, ఆ స్ఫూర్తితోనే ఈరోజు నిత్యావసర వస్తువు లైనటువంటి బియ్యం, ప్లేట్లు, నూనె, గ్లాసులు, పసుపు, కారము, ఉప్పు ప్యాకెట్లను ఆ నిరుపేద కుటుంబానికి తమ వంతు సహాయంగా అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు ఒక స్ఫూర్తి ప్రదాతలుగా నిలవాలని, నీలం మదన్న స్ఫూర్తితో ఇలాంటి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో షాద్నగర్ ముదిరాజ్ సంఘం యువత ఉపాధ్యక్షులు మంగ అశోక్ ,మరియు కాలనీ సభ్యులు కురుమూర్తి, గిరి, రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముందుకు వచ్చినందుకు దాతకు కుక్కల సత్తయ్య దంపతులు కృతజ్ఞతలు తెలిపారు.

## సిపిఐ జిల్లా కార్యదర్శిగా యానాల దామోదర్ రెడ్డి

● జిల్లా కౌన్సిల్ సభ్యులుగా ఆత్మకూరు(ఎం)మండల వాసి జల్దీ రాములు





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 30:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్, ఆత్మకూరు(ఎం) మండలాలకు చెందిన సిపిఐ నాయకులను వలిగొండ మండల కేంద్రంలో నిర్వహించిన జిల్లా నాల్గవ మహాసభలో మోత్కూర్ మండలానికి చెందిన యానాల దామోదర్ రెడ్డిని సిపిఐ జిల్లా కార్యదర్శిగాను, బొలగాని సత్యనారాయణ, చెడే చంద్రయ్యలను సహాయ కార్యదర్శులుగా నియామకమైనందుకు మరియు ఆత్మకూరు(ఎం)మండలానికి చెందిన సిపిఐ మండల నాయకులు జల్దీ రాములు, గుర్రాల రాజమణి, మారుపాక వెంకటేష్ లను సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులుగా నియామకాలు అయిన సందర్భంగా వారికి మోత్కూర్, అడ్డగూడూర్ ,ఆత్మకూరు(ఎం)మండలాలకు చెందిన సిపిఐ మండల పార్టీ నుండి శుభాకాంక్షలు తెలియజేసారు.

## విద్యార్థులకు దుస్తులు బూట్లు పంపిణీ

● ముఖ్యఅతిథిగా డీఈవో సత్యనారాయణ హాజరు

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో,జూలై 30:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని శారజీ పేట గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రచ్చ ఫౌండేషన్ చైర్మన్, మాజీ ఎంపిటిసి రచ్చ రామనర్సయ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత క్రీడ దుస్తులు, డాక్టర్ చిలుకు స్వామి ఆధ్వర్యంలో బూట్లు, ఎఎన్ఎం అనుజ ఆధ్వర్యంలో గుర్తింపు కార్డులను జిల్లా విద్యాధికారి సత్యనారాయణ చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా డిఈఓ సత్యనారాయణ మాట్లాడుతూ కష్టపడి ఇష్టంగా చదివితేనే మంచి ప్రయోజకులవుతారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు స్వచ్ఛందంగా వారి సొంత నిధులచే విద్యార్థులకు క్రీడా దుస్తులు, బూట్లు, గుర్తింపు కార్డులు అందచేసిన దాతలకు డిఈఓ అభినందించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని క్రమశిక్షణతో మెలుగుతూ విద్యను అభ్యసించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ గడసంతల మధుసూదన్, డాక్టర్ చిలుకు స్వామి, ఏఎన్ఎం వనజ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్యోతి రాజు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కత్తి నాగరాజు, పిఏసిఎస్ డైరెక్టర్ చిలుక కిష్టయ్య, మాజీ వైస్ ఎంపీపీ బెంజరం రవి, తదితరులు పాల్గొన్నారు.



# మాజీ సైనికులకు సన్మాన కార్యక్రమం




**తొలి అక్షరం/రామన్నపేట జులై 30:** ఉమ్మడినల్గొండ జిల్లా సైనిక సంక్షేమ భవనంలో 26-7-2025రోజున 26వ, 'కార్గిల్ విజయ్ దివస్ ' అమర వీరుల సంస్మరణ దినం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 1999 సం. కార్గిల్ యుద్ధం లో అసువులు బాసిన వీరజవానుల కుటుంబాలకు 'యోగ సింధూర్ 'స్వచ్ఛంద సంస్థ తరపున 10,000రూ. చొప్పున విరాళం గోపయ్యాచారి, శ్రీ నివాస్ రెడ్డి, మొదలగువారికి ప్రకటించారు. సైనికసంక్షేమ సంఘం యోగ సింధూర్ సంస్థ సమన్వయంతో మెమొంటో శాలువల తో సత్క రించారు. యాదాద్రి భువనగిరిఐ. వి. ఓ. సంక్షేమ సంఘం తరపునుండి ఆధ్యక్షులుదామోదర్ రెడ్డి, కార్యదర్శి, దొంతరబోయిన దైవాధీనం, సహాయ కార్యదర్శిబర్ల అంజయ్య,సీనియర్ సలహా దారులు లక్ష్మి నారాయణ,డి. క్రిష్ణా రెడ్డి, యస్. పి. ఓ. సత్తయ్య, వెల్మకన్ని అంజయ్య,రాధాకిషన్ మరియు మాజీ సైనికులు కలిసి 20 సంవత్సరాలుగా నల్లగొండ సైనిక సంక్షేమ సంఘం అద్యక్షులుగా సేవలందించి పదవి విరమించిన సందర్భంగా సంది పాపి రెడ్డి ని సత్కరించారు.ఈ కార్యక్రమం లో వీర జవానులు, వీరనారిలు, యన్ సి. సి. కాడెట్లు పాల్గొన్నారు.

# సుందరీకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్




**తొలి అక్షరం/ములుగు జులై 30:** జిల్లా లోని వివిధ కూడలిలో జరుగుతున్న సుందరీకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లాలోని బండారుపల్లి కూడలి, గట్టమ్మ, జంగాలపల్లి కూడలీలను కలెక్టర్ దివాకర టి.ఎస్ పరిశీలించి సంబంధిత అధికారులకు వివిధ సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బండారుపల్లి కూడలిలో "I LOVE MULUGU అనే సుందరీకరణ ను , గట్టమ్మ వద్ద సమ్మక్క సారక్క జాతర మరియు రామప్ప ల ప్రాశస్త్యం తెలియజేయు సుందరీకరణ పనులను, నార్లపూర్ బయ్యక్కపేట కూడలినందు కుంకుమ భరణి అంశాన్ని అలాగే తాడ్వాయి కూడలినందు ఆదివాసీలు బాణం సంధిస్తున్నట్టు ఉండాలని అధికారులకు, కాంట్రాక్టర్ కు సూచించారు. అన్ని పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.కలెక్టర్ గారి వెంట ఈ ఈ పి ఆర్ అజయ్ కుమార్, డి ఈ ధర్మేందర్, తదితరులు ఉన్నారు.



# బీబీనగర్ ఎయిమ్స్ వద్ద అన్ని రకాల బస్సులు ఆపాలి

**● పిడిఎస్యూ రాష్ట్ర అధ్యక్షులు పంగ రవి**

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 30:** యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలంలోని ఎయిమ్స్ వద్ద అన్ని రకాల బస్సులను ఆపాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పిడిఎస్యూ)రాష్ట్ర అధ్యక్షులు పంగ రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారి పక్కనే పేరుకే జాతీయ స్థాయి పెద్ద ఆసుపత్రి తప్ప, రోగులు ప్రయాణం చేయడానికి ఏమాత్రం సౌకర్యాలు లేవని అన్నారు. హైదరాబాద్ నుండి వచ్చే ప్రయాణికులు ఉప్పల్, ఘట్కేసర్ వరకు బస్సుల్లో వచ్చి, అక్కడి నుండి ప్రైవేట్ వాహనాలలో రావాల్సి వస్తుంది. వరంగల్, జనగాం ప్రాంతాల నుండి వచ్చేవారు భువనగిరి, బీబీనగర్ వరకు వచ్చి,అక్కడి నుండి ప్రైవేట్ వాహనాలలో వెళ్ళవలసి వస్తుంది. "మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టు"గా అసలే రోగాలు, నొప్పుల తో ఆయాస పడుతూ ఆసుపత్రికి బయలుదేరిన ప్రయాణికులకు సరైన బస్సు సౌకర్యం లేక ప్రైవేటు వాహనాలను ఆశ్రయించలేక నిరుపేద,పేద, మధ్యతరగతి వారు నానా అవస్థలు పడుతున్నారని తెలిపారు.ఒకరోజుకు ఎయిమ్స్ ఆసుపత్రి వద్ద సుమారు 1500 నుండి 2000 మంది ఓపి పేషెంట్లు హాజరవుతున్నారు. ఇంత మంది రోగులతో వచ్చే బంధువులు, పరామర్శకులు వేలాదిమంది ఆసు పత్రికి రావడం జరుగుతుంది.ఇంత మందికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాల్సిన పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం.ఈ నిర్లక్ష్యం వల్ల ఆసుపత్రికి వచ్చే ప్రయాణి కులకు అసౌకర్యమే కాక, వేలాదిమంది ప్రయాణికుల ద్వారా వచ్చే ఆర్టీసీ ఆదాయాన్ని కూడా నష్టపో వడం జరుగుతుంది. కావున ఉప్పల్, భువనగిరి, ఆలేరు,జనగామ,స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యేలు చొరవ చూపి బీబీనగర్ ఎమ్స్ వద్ద అన్ని రకాల బస్సులను ఆపి,ప్రజలకు సౌకర్యాలు కల్పించాలని కోరారు.

# కొత్తపేట గ్రామంలో రెడ్డి సంఘము భవనానికి శంకుస్థాపన

**● అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**తొలి అక్షరం/కేశంపేట, జులై 30:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలం కొత్తపేట గ్రామం లో బుధవారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా కొత్తపేట గ్రామంలో రెడ్డి సంఘము భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రెడ్డి సంఘము తరుపున సందీప్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు పూలబొకే శాలువా తో సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ శంకుస్థాపన కార్యక్రమం లో నర్సింహా రెడ్డి, మహిపాల్ రెడ్డి, రజిని కాంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శేఖర్ రెడ్డి, లింగారెడ్డి, రవీందర్ రెడ్డి, అంజి రెడ్డి, అశోక్ రెడ్డి, ఎల్లారెడ్డి, అనంత రెడ్డి, రాఘవేంద్ర రెడ్డి, లింగారెడ్డి, పరవర్ధన్ రెడ్డి, జగన్ రెడ్డి, శంకర్ రెడ్డి, కాలనీ వాసులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# తుంగతుర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సన్నాహక సమావేశం




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 30:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం బుధవారం రోజున మండల కేంద్రంలో తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గ్యాదరి కిషోర్, మాజీ రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య, మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్. ఈ సన్నాహక సమావేశాన్ని ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ మాట్లాడుతూ దశబ్ద కాలంగా కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేసిందనీ ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన సంవత్సరం నుండి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించి ఎన్నికలకు పోతామని అన్నాడు.కానీ ఇప్పుడు కొత్తగా ఢిల్లీ మాట చెప్తుండు ఒక బీసీ బిడ్డగా మీకు రిక్వెస్ట్ చేస్తున్న మరియు డిమాండ్ చేస్తున్నా మీరు వెళ్లే ఢిల్లీ దీక్ష తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చేంతవరకు తిరిగి రాకండి. మీరు బీసీలను ఇంకా మోసం చేయాలని చూస్తే బిఆర్ఎస్ పార్టీ తరపున పెద్ద ఎత్తున ఆందోళన చెయ్యాల్సి వస్తుంది. మీరు చేస్తుంది రాష్ట్ర బీసీ నాయకులు అందరూ గమనిస్తున్నారు. దయచేసి మీరు చేస్తుంది మోసం అని ఒప్పుకోండి. ఇలా బీసీలను ఇంకా మోసం చేయకండి అని ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ అన్నారు.

# షెడ్యూల్ కులాల రైతులకు ఉచిత పండ్ల మొక్కల పంపిణీ

**● ఉచిత పండ్ల మొక్కలను షెడ్యూల్ కులాల రైతులు ఉపయోగించుకోవాలి.....కత్తుల నాగరాజు శాస్త్రవేత్త ఆర్టికల్చర్ హెడ్...**

**..జె వి ఆర్ ఉద్యాన పరిశోధన స్థానం మల్యాల మహబూబాబాద్...**

**● శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం...**



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జులై 30:** ఆగస్టు ఒకటవ తారీఖున ఐ సి ఏ ఆర్ - ఐ ఐ ఎన్ ఆర్ వారిచే షెడ్యూల్డ్ కులాలు, ఉప ప్రణాళిక ఆర్థిక సౌజన్యంతో జె.వి.ఆర్ ఉద్యాన పరిశోధన స్థానం మల్యాల మహబూబాబాద్ నందు షెడ్యూల్డ్ కులాల రైతులకు (150 మంది) ఉద్యాన పంటలపై శిక్షణ కార్యక్రమం, శాస్త్రవేత్తలతో ఉద్యాన పంటల గురించి రైతులతో ముఖాముఖి చర్చ,ఉచిత పండ్ల మొక్కల పంపిణీ జరుగును. ఈ కార్యక్రమంలో పాల్గొని పండ్ల మొక్కలు తీసుకోనున్న రైతులు తమ ఆధార్ కార్డు జిరాక్స్,పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్ ప్రతులతో 01.08. 2025 తేదీకి ముందుగా కానీ ఆరోజు కానీ వచ్చి తమ వివరాలు నమోదు చేసుకోవాల్సిందిగా కోరుతున్నాము. నమోదు చేసుకొని శిక్షణ కార్యక్రమానికి హాజరైన రైతులకు మాత్రమే పండ్ల మొక్కల సరఫరా జరుగుతుంది.మహబూబాబాద్ జిల్లాలో ఉన్న షెడ్యూల్డ్ కులాల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాల్సిందిగా కోరుతున్నాము. వివరాలకు 8121816721, 8861188885, 9000499546, 9676091781 ఫోన్ నెంబర్ లపై రైతులు సంప్రదించవచ్చు.

# కాశిరెడ్డి గూడ, చింత గూడ గ్రామాల్లో బిజెపి నూతన పోలింగ్ బూత్ కమిటీ ఎన్నిక



**తొలి అక్షరం/ఫరూఖ్ నగర్, జులై 30:** రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండలంలోని కాశిరెడ్డి గూడ, చింత గూడలో బిజెపి సీనియర్ నాయకులు సన్ గోముల శ్యామ్ సుందర్ రెడ్డి, బిజెపి గిరిజన మోర్చా షాద్ నగర్ ఇంచార్జి మోహన్ సింగ్, బిజెపి సీనియర్ నాయకులు చేగు సుధాకర్ అప్ప ఆధ్వర్యంలో బిజెపి నూతన పోలింగ్ బూత్ కమిటీ లను ఎన్నుకోవడం జరిగింది.కాశిరెడ్డి గూడ 208 వ పోలింగ్ బూత్ అధ్యక్షులుగా తోట సాయి కుమార్ కార్యదర్శిగా శివ కుమార్, లాబార్థి ప్రముఖ్ గా తరుణ్, మన్ కీ బాత్ ప్రముఖ్ గా సాయి కుమార్, వాట్సాప్ గ్రూప్ ప్రముఖ్ గా రవి, BLA 2గా M శివ మరియు చింతగూడ 214 పోలింగ్ బూత్ అధ్యక్షులు గా రాజు, కార్యదర్శి గా బాస్కర్ రెడ్డి, మన్ కీ బాత్ ప్రముఖ్ గా కిరణ్ కుమార్, లాబార్థి ప్రముఖ్ గా మణికంత వాట్సాప్ ప్రముఖ్ గా ప్రవీణ్ కుమార్, BLA 2గా శ్రీకాంత్ రెడ్డి ని ఎన్నుకోవడం జరిగింది.వారు ఇరువురు మాట్లాడుతూవచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మనమే గెలిచే విదంగా ప్రతిఒక్కరం పని చేయాలని పిలుపునివ్వడం జరిగింది.

# విద్యలో ఉన్నత స్థాయిలో రాణించాలి: మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

**● పాత ఆగిర్యాల విద్యార్థి నవ్యకీర్తికి అంజన్న ఆర్థిక సహాయం**

**తొలి అక్షరం/కొందుర్గ్ , జులై 30:** రంగారెడ్డి జిల్లా కొందుర్గ్ మండలం పాత ఆగిర్యాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త కుమార్తె నవ్య కీర్తి ఇంటర్మీడియట్లో 993 మార్కులు సాధించింది, ఇంజ నీరింగ్ సీటు హైదరాబాదులోని ప్రైవేట్ కళాశాలలో రావడం జరిగింది. స్థానిక టిఆర్ఎస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ నవ్య కీర్తికి ఆర్థిక సహాయాన్ని పంపించి, మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్ ద్వారా విద్యార్థికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మారుమూల పల్లెలోని పిల్లలు కూడా విద్యలో అద్భుతంగా రాణిస్తున్నారని జీవితంలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలియజేశారు. మాజీ సర్పంచ్ భీమయ్య, నాయకులు అబ్దుల్ కలాం, యాదగిరి, భిక్షపతి తదితరులు ఉన్నారు.



# ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం కోసం భూమి పూజ



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 30:** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలో ఉన్న తాళ్లసింగారం గ్రామంలో ఉన్న రెండవ వార్డులో మునుగోడు ముద్దుబిడ్డ ప్రజా నేత శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ్మ ఇల్లు మంజూరైన సుక్క కృష్ణ సుజాత వారి ఇంటి నిర్మాణానికిగాను భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షు లు దొనకొండ కృష్ణ, గ్రామ ప్రధాన కార్యదర్శి మట్టపల్లి శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యదర్శి సుక్క నరసింహ,సీనియర్ నాయకులు దొనకొండ బాలయ్య, మాజీ ఎంపీటీసీ మందారి మార్కు, సర్వెల్లి మారయ్య, కొమ్ము లక్ష్మయ్య, సుక్క కృష్ణ, సుక్క రామచంద్రం, రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేత



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 30:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య , బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్ తో కలిసి వల్లూరి ఫౌండేషన్ ఆలేరు నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ గంగదారి సుధీర్ కుమార్ ఆగస్టు నెల 17న రవీంద్రభారతిలో జరిగే ప్రతిభ పురస్కారం కార్యక్రమానికి ఆహ్వాన పత్రికను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నవ్య శోభన్ బాబు, సొప్పరి నరేష్, ఎండి ఫయాజ్, తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా ఎన్నికైన సిపిఐ జిల్లా కమిటీకి శుభాకాంక్షలు తెలిపిన టీజేయూ జిల్లా అధ్యక్షుడు షానూర్ బాబా




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 30:** యాదాద్రి వలిగొండ మండల కేంద్రంలో నూతనంగా ఎన్నికైన సిపిఐ జిల్లా కమిటీలో సిపిఐ జిల్లా కార్యదర్శిగా యానాల దామోదర్ రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శిలుగా చెడే చంద్రయ్య, బోలగాని సత్యనారాయణలకు హార్దిక శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు, జనత టీవీ రిపోర్టర్ మహమ్మద్ షానూర్ బాబా. టీజేయూ ఆత్మకూరు(ఎం) మండల గౌరవ అధ్యక్షులు నోముల రవిందర్ రెడ్డి,మండల అధ్యక్షుడు గడ్డం నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రం మల్లేష్ నేత, తదితరులు తెలియజేసారు.

# సొంత ఖర్చుతో కాపీ రైటింగ్ నోటు పుస్తకాల పంపిణీ

**- ఒక్కరు మారినా చాలు ఫౌండేషన్...... ఫౌండర్ ప్రభుత్వ ఉపాధ్యాయుడు డాక్టర్ గోపీనాథ్..**

**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జులై 30:** గూడూరు మండలం, పాటిమీదిగూడెం ప్రాథమిక పాఠశాలలో చదువు తున్న విద్యార్థిని, విద్యార్థులకు "ఒక్కరు మారినా చాలు ఫౌండేషన్" ఫౌండర్ అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత ప్రభుత్వ ఉపాధ్యాయుడు డాక్టర్ గోపీనాథ్ తన సొంత ఖర్చులతో పిల్లలలో చేతి రాత నైపుణ్యాన్ని పెంపొందించడానికి తెలుగు, ఇంగ్లీష్ కాపీ రైటింగ్ నోటు పుస్తకాలను అందించడం జరిగింది.






## తెలంగాణ గ్రామీణ బ్యాంకు నూతన భవన ప్రారంభోత్సవ ఆహ్వానం

### - తెలంగాణ గ్రామీణ బ్యాంకు దంతాలపల్లి శాఖ బ్రాంచ్ మేనేజర్

**తొలి అక్షరం/దంతాలపల్లి జులై 30:** మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకు ముప్పై ఒకటోవా తారీకు గురువారం నాడు నూతన భవనంలోకి మారుతున్న సందర్భంగా ఇదే మా ఆహ్వానం.ప్రస్తుతం సూర్యాపేట హైవే లో ఉన్న బ్యాంకు శాఖను వరంగల్ హైవేకు ఉన్న నూతన భవనం లోకి ఏజియం జీపీఎస్ చైతన్య కుమార్ (రీజినల్ మేనేజర్) చేతులమీదుగా ప్రారంభించబడుచున్నది.కావున మీ అందరూ సహకరించి బ్యాంకు అభివృద్ధికి, ఖాతా దారులకు చక్కని సేవలు అందేలా మా ప్రయత్నానికి మీ ఆశీస్సులు అందించగలరని మనవి.

## వివాహ వేడుకలో పాల్గొన్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 30:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం వలిగొండ మండలం దుప్పేలి గ్రామ మాజీ వార్డు సభ్యులు బాలగోని లచ్చయ్య కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ శాసనసభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మరియు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఎస్హెచ్ఓగా భాద్యతలు స్వీకరించిన సిఐ ఎస్ లింగయ్య



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 30:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండలం బుధవారం రోజున మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో ఎస్హెచ్ఓగా బాధ్యతలు స్వీకరించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ లింగయ్య.పోలీసు సిబ్బంది వారిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. పలువురు ప్రముఖులు,పాత్రికేయులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. వారు శాంతిభద్రతల విషయంలో పోలీసులకు అందరు సహకారాన్ని అందించాలనీ కోరారు.


## బిజెపి కార్యకర్త వివాహానికి హాజరైన బిజెపి మోత్కూర్ మండల పార్టీ అధ్యక్షుడు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 30:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం పూల్లాయగూడెం గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్త బత్తిని మహేష్ వివాహానికి హాజరైన మోత్కూరు బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గూదే మధుసుధన్ యాదవ్, ఉపాధ్యక్షులు రాదారపు మల్లేశం, మండల ప్రధాన కార్యదర్శి పైల సతీష్, బత్తిని సతీష్, నల్లపూగుల వెంకటేష్, వల్లమాల రాజశేఖర్,బిజెపి నాయకులు పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు.

## మానుకోట కేజీబీవీ ఇంటర్‌లో వెంటనే ప్రవేశాలు

**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జూలై 30:** మానుకోట జిల్లా కేంద్రంలోని కేజీబీవీ ఇంటర్ ప్రథమ సంవత్సరంలో స్పాట్ అడ్మిషన్లు కలవు.పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు హాజరు కావాలని ప్రత్యేక అధికారి బి భవాని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బైపిసి గ్రూపులో 15, ఎంపీసీ గ్రూపులో 30 సిట్లు భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఇతర వివరాలకు 99491 41903,8106023803 నెంబర్ లో సంప్రదించగలరు.



# వర్కింగ్ జర్నలిస్ట్‌లకు ఇంటి స్థలాలు కేటాయించాలి

- ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసిన పెద్దవంగర ప్రెస్ క్లబ్ సభ్యులు
- సానుకూలంగా స్వపందించిన ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి

**పెద్దవంగర జులై 30(తొలి అక్షరం):** ఏలాంటి ప్రతిఫలం ఆశించకుండా సమాజ జాగృతికి నిరంతరం కృషి చేస్తున్న వర్కింగ్ జర్నలిస్ట్ లందరికీ ఎలాంటి షరతులు లేకుండా ఇంటి స్థలాలు కేటాయించి ఇందిరమ్మ పథకంలో ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డికి బుధవారం పెద్దవంగర మండల ప్రెస్ క్లబ్ సభ్యులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, సభ్యులు మాట్లాడుతూ భూముల ధరలు ఆకాశాన్ని అంటగా, జర్నలిస్టులు చాలా పేదరికంలో కొట్టుమిట్టాడుతున్నామని, వర్కింగ్ జర్నలిస్టులు ఇంటి స్థలం కొనలేని పరిస్థితిలో ఉన్నారని తెలిపారు. నేటికీ పాత్రికేయుల సొంతింటి కల కలగానే మిగిలి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హాయంలో మాజీ మంత్రి ఇండ్ల స్థలాలు ఇస్తానని మభ్యపెట్టిన విషయాన్ని గుర్తు చేశారు. గత



పదేళ్ల కాలంలో కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో జర్నలిస్టులకు తీవ్ర అన్యాయం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే తమకు ఆశలు చిగురించాయని అన్నారు. అవినీతి అక్రమాలను వెలికితీసి ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటు పడుతున్న జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని తెలిపారు. గత ప్రభుత్వం మాట్లాడే హక్కును హరించినా.. మీడియా ఎంతో ధైర్యంగా ప్రజా సమస్యలను ఎత్తి చూపిందని తెలిపారు. ప్రజలకు పూర్తి పారదర్శక పాలన అందించడంలో పాత్రికేయుల సహకారం ఎంతో అవసరమని, వారికి మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికీ అక్రిడిటేషన్లు మంజూరు చేయాలని కోరారు. ఏ ప్రభుత్వానికైనా చెవులు, కళ్లు మీడియానే కాబట్టి, మీడియాలో పనిచేసే విలేకరుల సంక్షేమాన్ని ప్రభుత్వం బాధ్యతగా తీసుకోవడం వల్ల పారదర్శకమైన ప్రజాస్వామ్యం ఏర్పడుతుందని వివరించారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా నిలిచి, సమాజహితం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసినట్లైతే వారి కుటుంబాల స్వంతింటి కళను సాకారం చేసినట్లు అవుతుందని తెలిపారు. శాసనసభ్యులుగా తమ పరిధిలో ఉన్న సమస్యను పరిష్కరించి, ఈ మండలంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల అందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ పథకంలో ఇల్లు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కుమ్మరి రామ్మూర్తి.ఉపాధ్యక్షులు రాయరాపు రాజు.ప్రధానకార్యదర్శి వేణు,కోశాధికారి శ్రీను.సభ్యులు పల్లపు శ్రీనివాస్. గుల్లపెల్లి సదానందం, కందుల బుచ్చన్న , తులసి వేణు. పాంగోత్ బాలాజీ.కందుల శ్రీశైలం, మధు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది



- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి
- సొంత నిధులతో కెనాల్ పూడికతీత పనులు ప్రారంభం ఎమ్మెల్యే
- వడ్డేకోతపల్లిలో సాగునీటి సమస్యకు పరిష్కారం
- గత ప్రభుత్వం ఈ సమస్యను పట్టించుకోలేదు
- ఎమ్మెల్యే చొరవపై హర్షం
- ప్రజా సమస్యలపై యశస్విని రెడ్డి తక్షణ స్పందన
- నాయకత్వ లక్షణాలకు నిదర్శనం
- ప్రజాసేవే లక్ష్యంగా యశస్విని రెడ్డి నాయకత్వం
- టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి







**తొలి అక్షరం/పెద్దవంగర,జూలై30:** పాలకుర్తి నియోజకవర్గంలోని పెద్దవంగర మండలం, వడ్డేకోతపల్లి గ్రామంలో సాగునీటి సమస్యను పరిష్కరించేందుకు పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి తన సొంత నిధులతో కెనాల్ క్లీనింగ్ పనులను ప్రారంభించారు.గ్రామ ప్రజల నుంచి వచ్చిన వినతిని సానుకూలంగా పరిశీలించిన ఎమ్మెల్యే, వెంటనే స్పందించి బుధవారం వడ్డేకోతపల్లి గ్రామానికి చేరుకున్నారు.కెనాల్ క్లీనింగ్ పనులకు కొబ్బరికాయ కొట్టి లాంఛనంగా శ్రీకారం చుట్టారు.గత ప్రభుత్వం ఈ సమస్యను పట్టించుకోలేదని, అయితే కాంగ్రెస్ పార్టీ రైతుల పార్టీ అని ఈ సందర్భంగా పేర్కొన్నారు.వడ్డేకోతపల్లి కెనాల్ నుంచి చిన్న చెరువు వరకు సాగునీరు సక్రమంగా పారలేని పరిస్థితులు నెలకొన్నాయి. ముురుగు, మట్టి, చెత్త పేరుకుపోవడంతో కాలువ పూడికతో నిండిపోయింది. ఈ నేపథ్యంలో, కాలువను శుభ్రం చేసే పనులను యశస్విని రెడ్డి స్వయంగా చేపట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ...రైతుల సమస్యలే నా సమస్యలు. ప్రభుత్వ సహాయం ఆలస్యం అయినా, ప్రజాప్రతినిధిగా నా బాధ్యత నెరవేర్చేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాను అని అన్నారు.కేవలం అధికారికంగా కాకుండా, వ్యక్తిగతంగా బాధ్యత తీసుకుని ఈ పనులు చేపట్టాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ...ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే స్పందన, ప్రజల పట్ల గల బాధ్యతాయుత వైఖరి యశస్విని రెడ్డి నాయకత్వానికి అద్దంపడుతున్నాయని ప్రశంసించారు. కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రజలకు సేవ చేయడం తమ నైతిక బాధ్యత అని ఆమె పునరుద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్, ప్రధాన కార్యదర్శి పొడిశెట్టి సైదులు, గ్రామ పార్టీ అధ్యక్షులు దంతలపెల్లి ఉపేందర్, మండల సీనియర్ నాయకులు జాటోత్ నెహ్రూ నాయక్, శ్యామ్, సీతారామ్ నాయక్, ముత్తినేని శ్రీనివాస్, మల్లికార్జున చారి, బండారి వెంకన్న గౌడ్, మాజీ ఎంపీటీసీ దంతలపెల్లి రవి. యాకయ్య.ఎస్.కె. సైదులు, మల్లేష్, శ్రీనివాస్, రమేష్, ప్రజాప్రతినిధులు, ఇరిగేషన్ డీఈ, ఏఈ, పార్టీ నాయకులు, గ్రామస్థులు, రైతులు, మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే స్థాయి మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ నైతిక హక్కు లేదు

- బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే అన్ని అవినీతి పనులు
- గత ప్రభుత్వంలో బెల్లం ఇసుక గంజాయి
- డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్

**తొలి అక్షరం/నరసింహుల పేట జూలై 30:** మండలంలోని బొజ్జన్నపేట గ్రామంలో మంగళవారం విలేకరుల సమావేశంలో డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ మాట్లాడుతూ మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ కాంగ్రెస్ ప్రభుత్వం విమర్శించే స్థాయి నీకు మీకు లేదని ఎమ్మెల్యే అన్నారు డోర్నకల్ నియోజకవర్గ ప్రజలందరికీ పేరుపేరునా నమస్కారం నిన్న సత్యవతి రాథోడ్ ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ మరికొన్ని ఆశాస్త్రీయమైన మాటలు వారు మాట్లాడడం సిగ్గుచేటు అని అన్నారు ఇది రాజకీయ వారి రాజకీయ వివేకానికి నిదర్శనం అని చెప్పి తెలియజేస్తున్న డోర్నకల్ నియోజకవర్గంలో గత పది సంవత్సరాల్లో వారు ఎలాంటి అభివృద్ధి చేయకుండా ఏనాడు డోర్నకల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేదని ఎమ్మెల్యే విమర్శించారు డోర్నకల్ నియోజకవర్గం లో మాజీ మంత్రి సత్య రాథోడ్ రానీయకుండా ఆపింది వాస్తవం కాదా కేవలం కవిత



నాయక్ రెడ్డి అన్న క్షేత్తనం చెలాయించి అక్రమ కేసులు బనాయించి అక్రమ ఇసుక రవాణా గంజాయి రవాణా దొడ్డు బియ్యం రీసైక్లింగ్ అదేవిధంగా నల్లబెల్లం ఇసుక వ్యాపారం పోలీస్.లతో నిర్వహించి ఈ నియోజకవర్గాన్ని అధోగతి పాలు చేసిన రెడ్యానాయక్ ఏనాడ సత్యవతి రాథోడ్ డోర్నకల్ లో అడుగుపెట్టినయ్య లేదు అదే విధంగా 10 సంవత్సరాలలో కెసిఆర్ బలంగా అని చెప్పి ఎక్కడ ఉద్యోగాలు ఇచ్చిన పరిస్థితి లేదు ఏ గ్రామంలో ఇల్లు ఇచ్చిన పరిస్థితి లేదు ఏ గ్రామంలో కొత్తగా రేషన్ కార్డు గాని అదేవిధంగా పెన్షన్లు కొత్త వ్యక్తులను గాని ఎవరు ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు ఇబ్బంది పెట్టింది మీరు కాదా? మీరేదో కళ్ళు బుల్లి చెప్తే నమ్మడానికి డోర్నకల్ ప్రజలు ప్రజలు సిద్ధంగా లేరు అని చెప్పి తెలియజేస్తున్న ఇప్పటికైనా మీరు ఆరు నెలలకు మాట్లాడడం కాదు ప్రజలుబనాయించి పోలీసులు చూపించి ఆనాడు అట్రాసిటీ కేసులు మీరు కేసులు పెట్టలేదా సజావుగా స్వేచ్ఛపూరితమైన స్వతంత్రమైన రాష్ట్రంలో ఈ డోర్నకల్ నియోజకవర్గంలో చేస్తుంది మేము కాబట్టి ఇప్పటికైనా మీరు మాట్లాడేటప్పుడు ఆలోచించి మాట్లాడితే మర్యాదగా ఉంటది అని చెప్పి తెలియజేస్తున్న మరి డోర్నకల్ నియోజకవర్గ ప్రజలు వివేకులు తప్పకుండా ప్రతి విషయాన్ని వాళ్ళు గమనిస్తున్నారు. ఈ సంవత్సరంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు చేసిన ఘనత ఒక కాంగ్రెస్ పార్టీ అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రమేష్. తో పాటు వివిధ గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులు కాంగ్రెస్ కార్యకర్తలు తోపాటు తదితరులు పాల్గొన్నారు

# సొంత వ్యాపారంతోనే ఆర్థికాభివృద్ధి సాధ్యం

- జై భవాని మాత రెస్టారెంట్ ప్రారంభోత్సవం
- ప్రారంభించిన ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి






**తొలి అక్షరం/నందిగామ, జులై 30:** ఆర్థికంగా ఎదగాలంటే సొంత వ్యాపారంతోనే సాధ్యమని సొంత వ్యాపారంలో మెలకువలు నేర్చుకొని సొంతంగా ఏ వ్యాపారం చేసిన ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి అన్నారు. నందిగామ మండలం మొదల్లగూడ గ్రామంలో మాజీ వార్డ్ మెంబర్ సునీత కృష్ణయ్య గౌడ్ నూతనంగా ఏర్పాటు చేసిన జై భవాని మాత రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఎమ్మెల్సి నవీన్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిఎసిస్ చైర్మన్ అశోక్,మాజీ పిఎసిస్ చైర్మన్ విట్టల్,మాజీ సర్పంచ్ ఉమా ప్రవీణ్ రెడ్డి,మాజీ ఎంపిటిసి కట్న మాధవి రవీందర్,మాజీ సర్పంచ్ లు బీఆర్ఎస్ నాయకులు జెట్టా కుమార్,బండి రాజు,అడ్డు అజాజ్,దామోదర్ రెడ్డి,షఫీ,అబ్బాస్,శ్రీను,బండి మల్లేష్,కుమారి క్రిష్ణయ్య, మొయినోదిన్,రమేష్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి,వెంకట్ రెడ్డి, రాంచంద్రయ్య,ఆంజనేయులు గౌడ్, ప్రభు,శివా చారి,విక్రమ్ రెడ్డి,గుట్ట రాజు శ్రీనివాస్ రెడ్డి,చెరుకు శివా, సుధీర్,మురళిగౌడ్,అన్వారీ రాజు,శేఖర్ గౌడ్,శ్రీధర్ గౌడ్,మధు,పి ఎన్ గౌడ్,రాజు,మనోహర్,ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో అందరికీ అభివృద్ధి సంక్షేమ ఫలాలు

## మండలంలో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే విర్లపల్లి శంకర్

**తొలి అక్షరం/కేశంపేట, జులై 30:** అందరి ఆశీస్సులతో 15 నెలల కాంగ్రెస్ పాలనలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు చేపట్టినట్లు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని వేములనర్వ, పుట్టోని గూడ, తులవానిగడ్డ, కొత్తపేట, సుందరాపురం, కేశంపేట గ్రామాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తూలవానిగడ్డ గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో రాష్ట్రాన్ని 10 సంవత్సరాలు పరిపాలించిన నేతలు రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా చేస్తామని గొప్పగా చెప్పి ఎక్కడి పనులు అక్కడే వదిలేసి పోయారని ఆయన ఎద్దేవా చేశారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంలో విఫలమైవడంతో పాటు ప్రజలకు నరకం చూపించిన నేతలు బిఆర్ఎస్ వాళ్ళు అన్నారు. ప్రజల ఆశీస్సులతో అధికారంలోనికి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాట నిలబెట్టుకునేందుకు ఒకటి తర్వాత ఒకటి సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తున్నట్లు తెలిపారు. గత పది సంవత్సరాలు పరిపాలించిన నాటి ప్రభుత్వం పేదలకు ఒక్క ఇల్లు కట్టించిన పాపాన పోలేదని, మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికే



దక్కుతుందన్నారు. గతంలో పరిపాలించిన నేతలు ప్రజల బాగోగులు మరచి కుటుంబ ఆస్తులు భూములు పెంచుకోవడానికి పరిమితమయ్యారని మండిపడ్డారు. గత ప్రభుత్వం మహిళా సంఘాల అభివృద్ధికి తోడ్పాటు చేయలేదని ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత వారి సంక్షేమానికి డ్వాక్ర బిల్డింగులతో పాటు వడ్డీ లేని రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల అభివృద్ధి కోసం నాటి ఇందిరాగాంధీ స్ఫూర్తిగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు వంటి పథకాలను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. గతంలో పరిపాలించిన నేతలు మహిళలకు ఏమి చేశారో ఇప్పుడు పరిపాలిస్తున్న ప్రభుత్వం మధ్య తేడా గమనించాలని తెలిపారు. టిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని 10 సంవత్సరాలు పరిపాలించి అప్పుల కుప్పగా మార్చిందన్నారు. గతంలో పరిపాలించిన ఎమ్మెల్యే ఇప్పుడు పరిపాలిస్తున్న ఎమ్మెల్యే మధ్య తేడాను ప్రజలు గమనించాలన్నారు. కొందరు బిఆర్ఎస్ నేతలు కాళేశ్వరం ప్రాజెక్టు, మద్యం కుంభకోణాలలో ఇరుక్కుని ఆంబోతుల రాష్ట్ర



ముఖ్యమంత్రిని దూషించడం మానుకోవాలన్నారు. గతంలో మండలాన్ని పరిపాలించిన నాయకులు ఆక్రమాలకు పాల్పడితే,నేడు పార్టీలకతీతంగా పనులు చేస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే గ్రామంలోని నాయకులందరూ కలిసికట్టుగా ఉండి సంక్షేమ అభివృద్ధి పథకాలు చేసుకోవాలని తెలిపారు. అనంతరం నూతనంగా మంజూరైన రేషన్ కార్డులు లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపీడీవో కిష్టయ్య, తహసిల్దార్ ఆజాం అలీ, మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూడ వీరేశం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కర్ణాకర్ ,భాస్కర్ నాయకులు శ్రీధర్ రెడ్డి,సురేష్ రెడ్డి,అనసూయమ్మ,గిరి యాదవ్,కరుణాకర్ రెడ్డి, నిర్దవెల్లి అమేర్, విజేందర్ రెడ్డి,రావుల పెంటయ్య, శ్రీనాథ్ ,కోడూరు రాములు, యారం భాస్కర్ రెడ్డి, తైద పర్వతాలు, సమీర్, వివిధ శాఖల అధికారులు నాయకులు పాల్గొన్నారు.

# నిజాం చెరువు వద్ద స్మశాన వాటికను వెంటనే నిర్మించాలి

- భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో మహబూబాబాద్ మున్సిపల్ కార్యాలయం ముందు ఆందోళన, మున్సిపల్ కమిషనర్ వినతి



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జూలై 30:** సిపిఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్, 27వ వార్డు శాఖ కార్యదర్శి వెలుగు శ్రావణ్ కుమార్,మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా పాత బజార్, బస్టాండు ,హనుమంతునిగడ్డ ,బెస్త బజారు, రజక బజారు ప్రాంత ప్రజలకు నిజాం చెరువు వద్ద స్మశాన వాటికను వెంటనే నిర్మించాలని డిమాండ్ చేశారు. దురదృష్టవశాత్తు ఎవరైనా మరణిస్తే దుఃఖ సంద్రంలో కుటుంబం ఉన్న పరిస్థితులలో అంత్యక్రియలు పెద్ద సమస్యగా మారాయని గతంలో స్థానిక ప్రజల డిమాండ్ మేరకు రెవెన్యూ అధికారులు 10 గుంటల భూమిని కేటాయించి మున్సిపల్ అధికారులకు అప్పగించారని, మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ శంకుస్థాపన చేసి శిలాఫలకం వేసి 30 లక్షల నిధులు మంజూరు చేశామని ప్రజలను మభ్య పెట్టారని నేటికీ కార్యాచరణ రూపు దాల్చలేదని క్రమంగా స్మశాన వాటిక స్థలం కబ్జాకు గురవుతుందని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శులు రేశ పల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న,ఆబోతు అశోక్ యాదవ్, జలగం ప్రవీణ్ ,గోపు దుర్గాప్రసాద్, పులిగుజ్జయిలయ్య, పుచ్చ బాలకృష్ణ, జూలకంటి వేణు , కాడ పోయిన రంజిత్ ,మారబోయిన నరసయ్య, అక్కినపల్లి శ్రీధర్, పులిగుజ్జ నవీన్, భాధావత్ రాంప్రసాద్ , వికాస్, డోనికేని రమేష్, శారద, బోళ్ల భద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్త కష్టాల్లో నేనుంటా...

- రోడ్డు ప్రమాదంలో గాయపడిన బీఆర్ఎస్ కార్యకర్తలకు మురళీకృష్ణ యాదవ్ పరామర్శ



**తొలి అక్షరం/జిల్లేడు చౌదరిగూడ, జులై 30:** రంగారెడ్డి జిల్లా జిల్లేడు చౌదరిగూడ మండలం వనంపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు చెన్నయ్య, స్వామి ఈరోజు ఉదయం రోడ్డు ప్రమాదంలో గాయపడడం జరిగింది. విషయం తెలుసుకున్న టిఆర్ఎస్ సీనియర్ నాయకులు మురళీకృష్ణ యాదవ్ గారు. షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో వారిని కలుసుకొని పరామర్శించారు. వైద్యులకు మెరుగైన చికిత్స అందించాలని సూచించారు. క్షతగాత్రులకు ధైర్యంగా ఉండాలని, ఎలాంటి ఇబ్బంది ఉన్న తనకు తెలియజేయాలని అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. వారి వెంట స్థానిక నాయకులు మాల మల్లేష్ తదితరులు ఉన్నారు.

# ఏటీసీలను సద్వినియోగం చేసుకోవాలి: జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్..

**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జూలై 30:** ఆధునిక సాంకేతికతపై యువతకు శిక్షణ ఇచ్చి, ఉపాధి కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన అడ్వాన్స్ టెక్నాలజీ, సెంటర్(ఏటీసీ)లను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తెలిపారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సెంటర్లో ఈ సంవత్సరం తరగతులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రవేశాలకు సమందించిన ప్రచార పత్రాలను జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో తో కలిసి కలెక్టర్ చాంబర్ లో విడుదల చేశారు. ఐటీఐ ప్రిన్సిపాల్ ఎన్. బాబు,శిక్షణాధికారి ఎస్. ఉప్పలయ్య, సూపరింటెండెంట్ రాజేశ్వర్ పాల్గొన్నారు.



# దళితుల మీద దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జులై 30:** మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఇల్లందు నియోజకవర్గం,కామపెల్లి మండలం,పింజరమడుగు గ్రామానికి చెందిన చిప్పల శ్రీనివాసరావు వారి కుటుంబ సభ్యులను కులం పేరుతో దూషించి, కర్రలతో శ్రీనివాసరావు కాలు విరగగోట్టిన విషయంలో కేసు ఫైల్ అయిన పోలీసులు అరెస్ట్ చెయ్యకపోవడాన్ని నిరసిస్తూ బుధవారం జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుసేన్ నాయక్ ను కోండపల్లి రామచందర్ రావు టిడిపి పార్లమెంట్ కన్వీనర్ మహబూబాబాద్ ఆద్వర్యంలో మహబూబాబాద్ లో కలసి వినతి పత్రాన్ని అందజేయటం జరిగింది. హుసేన్ నాయక్ తక్షణమే స్పందించి దళితులు,మహిళలు అని చూడకుండా దాడి చెసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని పోలీసులు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రేమ్ చంద్ వ్యాస్ టిడిపి పార్లమెంట్ మాజీ అధికార ప్రతినిధి, పుచ్చకాయల సత్యనారాయణ కామెపెల్లి టిడిపి మండల పార్టీ అధ్యక్షులు,టిడిపి నాయకులు రాంమ్మూర్తి , సత్యనారాయణ,బాదిత కుటుంబ సభ్యులు ఆనంద్,ఈశ్వరి,లక్ష్మి,రేణుక తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో 9964 కొత్త రేషన్ కార్డులు: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**తొలి అక్షరం/పాపన్నపేట, జులై 30:** జిల్లాలో కొత్తగా 9964 రేషన్ కార్డులు మంజూరి చేశామని, దీని ద్వారా 44,694 మందికి లబ్ధిచేకూరినట్లు కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని చిత్రియాల్ లో రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు




ఎన్నాళ్లుగానో రేషన్ కార్డుల కోసం ఎదిరి చూస్తున్న కల ఈ రోజు నెరవేరిందిఅన్నారు .జిల్లాలో ఇప్పటికే శాసన సభ్యుల ద్వారా రేషన్ కార్డుల పంపిణీ జరిగిందన్నారు. జనవరి 26 నాడు ప్రజా పాలన రోజు, ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న సంధర్భంగా, రేషన్ కార్డులేని వారి కోసం ఒక ఫార్మాట్ ఇచ్చినట్లు చెప్పారు. అందులోని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించిన మీదట, అర్హులైన వారిని గుర్తించి రేషన్ కార్డులు పంపిణీ చేశామన్నారు. ఇందులో 34,730 మంది పేర్లు కొత్తగా చేర్చామన్నాడు. పాపన్నపేట మండలంలో కొత్తగా 479 రేషన్ కార్డుల పంపిణీ జరిగిందన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ రమాదేవి, తహశీల్దార్ సతీష్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోవింద నాయక్, జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి,మండల నాయకులు ప్రశాంత్రెడ్డి, మోహన్,సురేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రెండు బైకులు ఢీ.. ఇద్దరికి గాయాలు

**తొలి అక్షరం/పాపన్నపేట, జులై 30:** మండల పరిధిలోని నార్సింగి శివారులో బుధవారం సాయంత్రం రెండు బైకులు ఎదురురెదురుగా ఢీకొన్న సంఘటనలో ఇద్దరు యువకులకు గాయాలు కాగా, అందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. పాపన్నపేట పోలీసులు, స్థానికుల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మల్లంపేటకు చెందిన వుట్టి నాగరాజు నార్సింగిలో చేపలు అమ్ముకొని బైక్పై పావన్నపేట వస్తున్నాడు. శంకరంపేటల మండలం దానంపల్లికి చెందిన నర్ర సాయిబాబ మెదక్ నుండి స్వగ్రామానికి వెళ్తున్నాడు. ఈ క్రమంలో నార్సింగి శివారులో దారిదేవుని ఆలయ సమీపంలో రెండు బైక్లు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ప్రమాదంలో మల్లంపేటకు చెందిన వుట్టి నాగరాజు తలకు గాయాలు కాగా అతని పరిస్థితి సీరియస్గా ఉన్నట్లు, తెలుస్తుంది. సాయిబాబ కాలు విరిగినట్లు తెలిసింది. వీరిని 108 వాహనంలో మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యావు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తెలిపారు

# పాఠశాలకు పూర్వ విద్యార్థుల పోడియం బహుకరణ



**తొలి అక్షరం/పాపన్నపేట జులై 30:** పాఠశాలలో విద్యాబుద్ధులు నేర్చుకున్న విద్యార్థులు అందరూ కలిసి పాఠశాల అవసరాన్ని తీర్చాలని అనుకున్నారు. 2008-09 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులంతా వేసవి కాలంలో ఆ పాఠశాలలో గెట్ టు గెదర్ నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులచే పాఠశాలలో పోడియం అవసరం ఉందని గుర్తించారు. అనంతరం వారంతా తీర్మానించుకొని బ్యాచ్ కి సంబంధించిన టువంటి మిత్రులంతా కలిసి పోడియాన్ని కొనుగోలు చేసేందుకు నగదును సమీకరించారు. ఇలా సమీకరించిన నగదుతో పోడియాన్ని తీసుకొని బుధవారం పాఠశాలకు చేరుకున్నారు. ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులకు తమ బ్యాచ్ పూర్వ విద్యార్థుల తరపున ఈ పోడియాన్ని పాఠశాలకు బహుమానం చేస్తున్నట్లు అందించారు.

# కెజిబీవిలో ఆగస్టు 2 వరకు అడ్మిషన్లు

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 30:** యాదాద్రి మోత్కూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం,కళాశాలలో ఆగస్టు 2 వరకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు కె జి బీ వి ప్రత్యేక అధికారి యాదమ్మ తెలిపారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ కె జి బీ వి లోని 6 వ తరగతిలో 15 సీట్లు,7 వ తరగతిలో 5 సీట్లు, జూనియర్ కళాశాల సి ఈ సి గ్రూపులో 15 సీట్లు ఖాళీలు ఉన్నాయని ,ఖాళీ ఉన్న సీట్లకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థులు టి సి, బోనోఫైడ్, ఆధార్ కార్డు, 10 వతర్గతి మెమో, 3 ఫోటోలు తీసుకొని ఆగస్టు 2 వతేది సాయంత్రం 5 గంటల లోపు రావాలని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## స్టెనో-టైపిస్టు ఉద్యోగ నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జులై 30:** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మహబూబాబాద్ నందు ఖాళీగా ఉన్న (1) స్టెనో-టైపిస్టు ఉద్యోగానికి శాశ్వత ప్రాతిపదికన నియామించడానికి నోటిఫికేషన్ విడుదల చేయనైనదని ఇట్టి పోస్టుకు ఈనెల 30 వ తేదీ నుండి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమై ఆగస్టు నెల 13వ తేదీ వరకు స్వీకరించబడునని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మెన్ మహమ్మద్ అబ్దుల్ రఫీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోస్టుకు డిగ్రీ, షార్ట్ హాండ్ హయ్యర్ 120 వర్డ్స్ పి.ఎం, టైప్ హయ్యర్ గ్రేడ్ అర్హతలు ఉండవలెనని,దరఖాస్తుల ప్రక్రియ పూర్తయిన తర్వాత నియామక పరీక్ష తేదీ ప్రకటించబడునని అన్నారు. దరఖాస్తులను పోస్ట్ ద్వారా మరియు కొరియర్ ద్వారా మాత్రమే స్వీకరించ బడునని, ఈ నియామకానికి సంబందించిన పూర్తి వివరాలకు ఈ- కోర్ట్స్ వెబ్సైట్ మహబూబాబాద్ నందు సంప్రదించగలరన్నారు.

## రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ: కలెక్టర్ పమేలా సత్పతి...



**తొలి అక్షరం/చొప్పదండి,జులై 30:** రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని.. ఎవరూ ఆందోళన చెందవద్దని అర్హులందరికీ కార్డులు అందిస్తామని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. బుధవారం చొప్పదండిలోని ఎస్ఆర్ఆర్ ఫంక్షన్ హాలులో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టగా కలెక్టర్ హాజరై మాట్లాడారు. జిల్లావ్యాప్తంగా 78 వేలకు పైగా నూతన రేషన్ కార్డులు, చొప్పదండి నియోజకవర్గం నాలుగు వేల కార్డులను అందిస్తున్నామని ఉన్నారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ఒక్కరికి కూడా రేషన్ కార్డులను ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తుందన్నారు. నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 18 నెలల కాలంలో 60,000 ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు. అనంతరం లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు, పలువురికి కల్యాణ లక్ష్మి చెక్కులు అందించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నవీన్, వివిధ శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ కపుల్స్ కరీంనగర్ సేవా కార్యక్రమాలు




**తొలి అక్షరం/గంగాధర, జులై 30:** కరీంనగర్ జిల్లా కరీంనగర్ లో వాసవి క్లబ్ కపుల్స్ అధ్యక్షుడు జిల్లా జగదీష్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ప్రధాన కార్యదర్శి బోడ సాయి సూర్య ప్రకాష్ జన్మదిన పురస్కరించుకొని మాకు సేవలందించిన మా షాప్ ఈశ్వర్ పేపర్ మార్ట్ కరీంనగర్ లో పనిచేస్తున్న ఒక అతనికి నిత్యవసర వస్తువులు కొత్త బట్టలు అందజేయడం జరిగింది . జై వాసవి మాతాకీ జై.

## విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**తొలి అక్షరం/గంగాధర, జూలై 30:** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం రామడుగు మండలం వెలిచాల అనుబంధ గ్రామం అయిన గుడివెలుగులపల్లి గ్రామంలో నీలకంఠ స్వామి వారి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో పాల్గోన్నగౌరవ చొప్పదండి నియోజకవర్గ శాసన సభ్యులు డా మేడిపల్లి సత్యం మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాల్లో పురోగతి సాధించాలి

**● ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో పురోగతి సాధించాలి: జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్..**

**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జులై 30:** బుధవారం మినీ కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ స్థానిక సంస్థల, రెవెన్యు అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టోప్పో, కె.అనిల్ కుమార్, వివిధ మండలాల ఎం పి డి ఓ లు, పి డి హెరీసింగ్, ఏ ఇ లు, మునిసిపల్ కమిషనర్లి లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో స్పష్టమైన పురోగతి కనిపించేలా క్షేత్ర స్థాయిలో చిత్తశుద్ధితో పని చేయాలని అన్నారు. ఒక్కో మండలం వారీగా పై అంశాల అమలు, సాధించిన ప్రగతి గురించి పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల విషయంలో అలసత్వము వహించ రాదని, క్రమం తప్పకుండా సమీక్ష నిర్వహిస్తూ, నిర్దేశిత లక్ష్యాల సాధన కోసం స్పష్టమైన దిశానిర్దేశంతో పనిచేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో స్పష్టమైన పురోగతి సాధించాల్సిందేనని స్పష్టం చేశారు. అన్ని మున్సిపల్ పట్టణాలు, గ్రామ పంచాయతీలలో లబ్దిదారుల వివరాలను ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ పోర్టల్ లో ఆన్లైన్ లో నమోదు చేయాలని అన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకునేలా ప్రోత్సహించాలని, వారికి ఉచిత ఇసుక అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మంజూరు అయి సాంక్షన్ ఉత్తర్వులు యిచ్చిన ఇండ్లలో లబ్దిదారులు త్వరగా మార్కింగ్ చేసుకొని బేస్ మెంట్ స్టార్ట్ చేసి పూర్తయ్యేలా చూడాలన్నారు. ఇళ్ల నిర్మాణాలకు సుముఖంగా లేని లబ్దిదారుల నుండి లిఖిత పూర్వకంగా తీసుకోవాలని, వారి స్థానంలో అర్హులైన వారిని లబ్దిదారులుగా ఎంపిక చేసేందుకు జాబితా రూపొందించాలని సూచించారు. ప్రభుత్వం జారీ చేసిన



నూతన మార్గదర్శకాలను పాటిస్తూ, అర్హులైన వారికి డబుల్ బెడ్ రూం ఇళ్లను కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎక్కడ పెండింగ్ ఉన్నవో, స్థానిక శాసనసభ్యులు, కమిటీ సభ్యుల తో మాట్లాడి పూర్తి చేయాలనీ అధికారులకు ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ కార్యక్రమాన్ని నూటికి నూరు శాతం విజయవంతం చేసేలా ప్రతి ఒక్కరు చొరవ చూపాలని కలెక్టర్ తెలిపారు. **సీజనల్ వ్యాదులు ప్రభలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి** ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగానే కట్టుదిట్టమైన జాగ్రత్తలు తీసుకోవాలని అందుకు ఎం.పి.డి.ఓ, ఎం.పి.ఓ లు గ్రామ పంచాయతీలలో సిబ్బందితో డ్రై డే యాక్టివిటీస్, రోజు వారీగా సమీక్షలు నిర్వహించి పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ, అన్ని నివాస ప్రాంతాలలో ఫాగింగ్ చేయించాలని అన్నారు. ఎక్కడ కూడా డెంగ్యూ, మలేరియా, విషజ్వరాలు వంటివి ప్రబలకుండా చూడాలని, కలెక్టర్ అన్నారు.ఎం.పి.డి.ఓ లు, స్థానిక తహసిల్దార్ లు స్థానిక హాస్టళ్ళను, పాటశాలలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి విద్యార్థులకు అందిస్తున్న ఆహారాన్ని, వంట వండే విధానంపై,



చుట్టూ పరిసరాల పరిశుభ్రతపై, విద్యార్థుల ఆరోగ్య పరిస్తితులపై అభ్యసన సామర్థ్యాలపై ఒకటికి రెండు సార్లు ప్రత్యేకంగా పర్యవేక్షించి ప్రత్యేక అధికారులకు నివేదికలు పంపలన్నారు. **విపత్తు నిర్వహణకు ముందస్తు ప్రణాళికలు తయారు చేసుకొని సంసిద్దంగా ఉండాలి** జిల్లాలో ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు వాటిని సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు, సమన్వయంతో ముందు జాగ్రత్త చర్య లు చేపట్టాలని అందుకు సంబందించిన ప్రణాలికలతో సంసిద్దంగా ఉండాలని అన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జెడ్.పి.సీ ఈ ఓ పురుషోత్తం, వివిధ మండలాల ఎం.పి.డి.ఓ లు, హౌసింగ్ డి.ఈ, ఎ.ఈ లు, మునిసిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ కాంగ్రెస్ పాదయాత్ర, శ్రమదానం

**● జూలై 31 నుండి ఆగస్టు 6 వరకు విస్తృత కార్యక్రమాలు**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జూలై30:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఆధ్వర్యంలో జూలై 31వ తేదీ నుంచి ఆగస్టు 6వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర, శ్రమదానం, కార్యకర్తల సమావేశాల కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఈవి శ్రీనివాస్ తెలిపారు. ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షులు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఎమ్మెల్సీలు సంయుక్తంగా ఈ కార్యక్రమాలను పర్యవేక్షించను న్నారు. **కాంగ్రెస్ విధానాలు ప్రజల్లోకి: -గ్రామ స్థాయి నుండి పార్టీ పటిష్టతకు లక్ష్యం** ఈ కార్యక్రమాల రూపకల్పనపై ఏఐసీసీ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేశ్‌కుమార్ గౌడ్, ఏఐసీసీ సెక్రటరీ విశ్వనాధన్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఈవి శ్రీనివాస్ లతో విస్తృత చర్చలు జరిగాయి. కాంగ్రెస్ పార్టీ విధి విధానాలను ప్రజల్లోకి మరింత లోతుగా తీసుకెళ్లడం, పార్టీని సంస్థాగతంగా గ్రామ స్థాయి నుండి పటిష్టం చేయడం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించడమే ఈ కార్యక్రమాల ప్రధాన లక్ష్యం. **స్థానిక సంస్థల ఎన్నికలకు సంసిద్ధత: -కాంగ్రెస్ శ్రేణులకు దిశానిర్దేశం** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని గ్రామ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ క్యాడర్‌ను సంసిద్ధం చేసేందుకు ఈ కార్యక్రమాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు, నాయకులతో ఇంటరాక్షన్, సమన్వయం, సమాలోచన తదితర కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఆయా ప్రాంతాల్లో అందుబాటులో ఉన్న నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున ఈ పాదయాత్ర, శ్రమదానం, కాంగ్రెస్ కార్యకర్తల సమావేశ కార్యక్రమాలలో పాల్గొని విజయవంతం చేయాలని టీపీసీసీ పిలుపునిచ్చింది. **జిల్లాల ఇన్‌చార్జులకు కీలక సూచనలు: పార్టీ కార్యక్రమాల విస్తరణకు కృషి చేయాలి.**




నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున పాదయాత్రలో పాల్గొని పార్టీ కార్యక్రమాలను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు జిల్లాల ఇన్‌చార్జులు కృషి చేయాలని పిసిసి అధ్యక్షులు, ఏఐసీసీ ఇన్‌చార్జులు సంయుక్తంగా నిర్ణయించినట్లు టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఈవి శ్రీనివాస్ వెల్లడించారు. ఈ కార్యక్రమాల ద్వారా కాంగ్రెస్ పార్టీ జనంలోకి మరింత బలంగా వెళ్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# జిల్లాలో ఆకస్మిక తనిఖీలు

**- వైద్య సేవలు, సమయపాలనపై డీఎంహెచ్ఓ సమీక్ష**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జూలై 30:** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు బుధవారం ఆకస్మికంగా రాయపర్తిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఇల్లందలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రంగశాయిపేటలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించారు. ఈ పర్యటనలో ఆయన వైద్యాధికారులు, వైద్య సిబ్బందికి ప్రజలకు అందించవలసిన సేవల గురించి, సమయపాలన ఆవశ్యకత గురించి వివరంగా వివరించారు. **ప్రభుత్వ లక్ష్యాల సాధనపై డీఎంహెచ్ఓ ఆదేశాలు:** డాక్టర్ సాంబశివరావు మాట్లాడుతూ... ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని, మాతా శిశు సంరక్షణ, ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలు జరిగేలా ప్రోత్సహించాలని, అనవసరమైన శస్త్రచికిత్సలను నివారించాలని సూచించారు. వ్యాధి నిరోధక టీకాలను సకాలంలో అందించాలని, సంక్రమిత, అసంక్రమిత వ్యాధుల నిర్ధారణ పరీక్షలు నిర్వహించి



తగు చికిత్సలు అందించాలని కోరారు. క్యాన్సర్, పాలియాటివ్ కేర్ సర్వేలో గుర్తించిన వారికి సేవలు అందించాలని ఆదేశించారు. **వర్షాకాల అంటువ్యాధులపై హెచ్చరికలు,అవగాహన:** వర్షాకాలంలో సాధారణంగా మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడువాపు,తీవ్రమైన నీళ్ల విరోచనాలు, బంక విరోచనాలు, జ్వరాలు వంటి అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉంటుందని డీఎంహెచ్ఓ హెచ్చరించారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, కలుషితం కాని నీటిని, ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఏమైనా ఆరోగ్య సమస్యలు వచ్చినట్లయితే వెంటనే వైద్య సిబ్బంది



ద్వారా తగు పరీక్షలు, చికిత్సలు తీసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సూచనలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండడానికి ప్రయత్నం చేయాలని తెలిపారు. **కిశోర రక్ష, రంగశాయిపేట పీహెచ్‌సీకి స్థలం:** ఇల్లంద జిల్లా పరిషత్ హైస్కూల్లో ఉపాధ్యాయులకు "కిశోర రక్ష" కార్యక్రమంపై అవగాహన కల్పించారు. అలాగే, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రంగశాయిపేటకు సంబంధించిన కొత్త భవనం కోసం స్థలం అన్వేషణ జరుగుతుందని తెలిపారు. సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలని, సమయపాలన పాటించని ఉద్యోగులపై చర్యలు ఉంటాయని డీఎంహెచ్ఓ స్పష్టం చేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావుతో పాటు స్థానిక వైద్యాధికారులు, పాఠశాల సిబ్బంది, సిసి నాగరాజు, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యేలు

**● కాజీపేట దర్గా ఉత్సవాలకు ఆహ్వానం**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జూలై30:** ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని బుధవారం ఆయన నివాసంలో పలువురు ఎమ్మెల్యేలు మర్యాదపూర్వకంగా కలిశారు. టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి,ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి,రేవూరి ప్రకాష్ రెడ్డి,కే ఆర్ నాగరాజులతో పాటు కాజీపేట దర్గా పీఠాధిపతి కుసూర్ పాషా ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఉన్నారు. కాజీపేట దర్గా ఉత్సవాలైన ఉర్సు (సయ్యద్ షా అఫ్జల్ బియాబాని దర్గా) వేడుకలకు ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డిని దర్గా పీఠాధిపతి కుసూర్ పాషాతో కలిసి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆహ్వానించారు. ఉర్సు ఉత్సవాలకు హాజరై తమను ఆశీర్వదించాలని వారు ముఖ్యమంత్రిని కోరారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో టీపీసీసీ అధ్యక్షులు కూడా ఉండటం, అలాగే వరంగల్ ప్రాంతానికి చెందిన ఎమ్మెల్యే లు, ప్రముఖులు హాజరుకావడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ భేటీలో రాష్ట్ర రాజకీయాలు, నియోజకవర్గ సమస్యలతో పాటు దర్గా ఉత్సవాల ఏర్పాట్లపై కూడా చర్చించి ఉండవచ్చని సమాచారం.

